Phone: 5049
కంబిధర్మవరం, కాశ్మీర్, బెంగుళూర్, బెనారస్ పట్టుచీరలకు
మెహర్ క్లాత్ షాప్
గవర్నరుపేట — విజయవాడ-2

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 234

విజయవాడ, బుధవారం 27-11-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

వెకోగ్రైప్‌వాటర్
చిన్న పిల్లల ఆరోగ్యము కాపాడి ఉత్సాహముగ ఉంచును.
అన్ని షాపులలో దొరుకును
సీతారామా జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ-1 * సికింద్రాబాద్-3

ఎన్నికదావాలో చెన్నారెడ్డి అప్పీలు త్రోసివేత: సుప్రీంకోర్టు తీర్పు

మతం పేరిట ముస్లిం ఓట్లకై ప్రయత్నం రుజువైందని ప్రధానన్యాయమూర్తి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 26:

కేంద్ర మాజీమంత్రి డాక్టర్ ఎం చెన్నారెడ్డి ఎన్నికల అప్పీలును సుప్రీంకోర్టువారు నేడు త్రోసివుచ్చారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మూజువాణిగా ఉత్తర్వులు చేశారు. కారణాలను తరువాత వివరిస్తామన్నారు.

డాక్టర్ మంత్రి చెన్నారెడ్డి గత ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నిక కావడాన్ని, ఎన్నికల అవినీతి చర్యలు కారణంగా, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టువారు రద్దుచేశారు. డాక్టర్ రెడ్డితో పోటీచేసి ఓడిపోయిన ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు, డాక్టర్ రెడ్డి ఎన్నికల అవినీతిచర్యలద్వారా గెలుపొందారని ఎన్నికల కేసు పెట్టారు. దీనిని హైకోర్టువారు విచారించి, డాక్టర్ రెడ్డి ఎన్నికల అవినీతిచర్యలు చేశారని, ఎన్నిక గెలిచారని నిర్ణయించి, శాసనసభకు ఆయన ఎన్నికను రద్దుచేశారు.

ఈ హైకోర్టు తీర్పువచ్చిన సమయంలో డాక్టర్ చెన్నారెడ్డి కేంద్రంలో పశు—గనుల శాఖామంత్రిగా వున్నారు. తీర్పువచ్చిన వెంటనే తమ మంత్రిపదవికి రాజీనామా చేశారు. హైకోర్టు తీర్పుమీద సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు. కాని ఈ అప్పీలును సుప్రీం కోర్టువారు నేడు ఖర్చుంతో కొట్టివేశారు.

ఈ కేసులో తన తరపున వాదించడానికి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీయుతులు ఎం. సి. సెతల్వాడ్, ఎం. సి. చాగ్లా, మాజీ—సొలిసిటర్ జనరల్ శ్రీ ఎన్. సి. దఫ్తారీ వంటి సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్లను నియమించుకున్నారు. ఈ కేసుపై సుప్రీంకోర్టులో తొమ్మిది—రోజులు వాదనలు జరిగాయి.

ఇప్పుడు సుప్రీంకోర్టు చెప్పిన తీర్పు ఫలితంగా, ప్రస్తుతం డాక్టర్ చెన్నారెడ్డి గారికిగల రాజ్యసభ సభ్యత్వం కూడా ప్రజాప్రాతినిధ్య చట్టం నిబంధనల ప్రకారం రద్దు అయిపోతుంది. అంతేకాదు, ఆ చట్ట నిబంధనల ప్రకారం ఎన్నికల అవినీతి చర్యలు కొనసాగించినట్టు ధృవపడినవారు, అరు సంవత్సరాలవరకు ఎన్నికద్వారా లభించే పదవులకు అనర్హులు అవుతారు.

నేడు సుప్రీంకోర్టు విచారణ ప్రారంభమయినప్పుడు శ్రీ రామచంద్రరావు తరపున డాక్టర్. సింప్సీ వాదన ప్రారంభించి 1967 జనవరి మొదటి తేదీన ఆదంభాన్ ఇంట్లో విందు, మతంపేరిట ముస్లింఓట్లు కోసం విజ్ఞప్తి విషయమై వాదన చేస్తూవుండగా ప్రధాన న్యాయమూర్తి, ఈ అంశంమీద కోర్టువారు ఇంక వారినుంచి ఏమీ వివరణలు కోరేదన్నారు. ఎన్నికల అవినీతి ఆరోపణ ధృవీకరణకు ఈ విందుకు సంబంధించినవాదనలు ఇకచాలునన్నారు.

ఈ విందులో డాక్టర్ చెన్నారెడ్డి పాల్గొన్నారని, ప్రజలలో ఒకవర్గాన్ని ఉద్దేశించి, మతంపేరు మీద విజ్ఞప్తులు ద్వారా ఓట్ల అభ్యర్థన జరిగిందనేది శ్రీ రామచంద్రరావుగారి ఆరోపణలలో ఒకటిగా వుంది.

ఈ విందుకు సంబంధించిన సాక్ష్యధారాలను పూర్వపక్షం చేయమని డాక్టర్ రెడ్డి తరపు అడ్వకేటు శ్రీ దఫ్తారీని కోర్టువారు కోరారు. ఈ విషయమై ఆయన కోర్టువారికి నచ్చచెప్పాలని, అప్పీలు విచారణ ఇక సాగవలసిన అవసరం లేదని కోర్టువారు భావించారు.

ఆ సమయంలో శ్రీ దఫ్తారీ కోర్టులో లేరు. న్యాయమూర్తులు 15 నిముషాలు విశ్రాంతి తీసుకున్నారు. తర్వాత దఫ్తారీ హాజరై వాదన ప్రారంభించారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ దఫ్తారీని ఉద్దేశించి నిండు సమయంలో మతంపేరుతో ప్రజలను విజ్ఞప్తి చేయడం, బహిరంగ సభలో ఇచ్చిన ఉపన్యాసం మంత్రి సమావేశములో ఇచ్చిన ఉపన్యాసములో, ఇవ్వడం నిర్ణయం కాదు కేంద్రప్రభుత్వం పరిశీలించగలదని వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండే మీడియా గోష్ఠిలో ప్రకటించారు.

వేరుసెనగ ఉత్పత్తి ధరలు తగ్గిపోవడంపై శ్రీ ఎన్. పి. చెంగల్వరాయుడు నేడు లోక్‌సభలో లేవనెత్తిన ఉపన్యాసం మంత్రి సమాధానమిస్తూ, ఖర్చు నిర్ణయం కేంద్రప్రభుత్వం పరిశీలించగలదని వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండే మీడియా గోష్ఠిలో ప్రకటించారు.

వేరుసెనగ ఉత్పత్తి ధరలు తగ్గిపోవడంపై శ్రీ ఎన్. పి. చెంగల్వరాయుడు నేడు లోక్‌సభలో లేవనెత్తిన ఉపన్యాసం మంత్రి సమాధానమిస్తూ, ఖర్చు నిర్ణయం కేంద్రప్రభుత్వం పరిశీలించగలదని వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండే మీడియా గోష్ఠిలో ప్రకటించారు.

గతిగిన దారుణమైన అవినీతి చర్య కాగల దన్నారు.

దానికి శ్రీ దఫ్తారీ సమాధానమిస్తూ, అసలు ఆ విందులో అలాంటి ప్రసంగం జరిగిందా అనేదే అసలు ప్రశ్న అన్నారు. అది నిజమైతే, తాను వెంటనే అది దారుణమైన అవినీతి చర్యగా అంగీకరించగలమన్నారు. కాని అసలు అలా జరుగలేదన్నాడు. ఉభయ వర్గాల ప్రజలు సెక్యులరిస్టులు పాల్గొనే విందులో ఎవ్వరైనా ఒక మతం పేరు మీద విజ్ఞప్తి చేయగలరని భావించడం పూహించరాని విషయం అన్నారు.

శ్రీ ఆదంభాన్ విందును గురించి తాను వివరంగా ఇదివరకే వివరించామన్నారు. ఈ విందుకు కొందరిని ఆహ్వాన పత్రాలమీద, కొందరిని మౌఖికంగానూ ఆహ్వానించారన్న కథ విశ్వసించదగినదికాదన్నారు. అర్జీదారు తరపున సాక్షులలో ఒకరు తనకు ఆహ్వాన పత్రం వచ్చిందని, మరియు ముగ్గురు తనకు మౌఖికంగా పిలుపు వచ్చిందని చెప్పడాన్ని ఉదహరించి, అసలు ఆహ్వాన పత్రాలు వుంటే, ఒకరికి అది పంపినప్పుడు మిగిలిన వారికి కూడా అని అంధీపుంటాయన్నారు.

శ్రీ జి. కె. మిత్తర్—మీ సాక్ష్యంలో కూడా కొందరు, తమకు మౌఖికంగా పిలుపు వచ్చిం

(మిగతా 3 పేజీలో)



కౌరవసభలో పాండవుల పెద్దగా శ్రీ తిమ్మారెడ్డి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 26: కౌరవ సభలో ద్రౌపదుతికి పరాభవం జరుగుతూ వుంటే ఏమీ చెప్పలేని స్థితిలో ఉన్న పాండవులంతా పెద్దవలె రైతులకు జరిగే అన్యాయాలు కూడా చూసి ఏమీ యోయం చేయలేని, చేతకాని మంత్రిగా దిగ్భ్రమాలిన వ్యవసాయ శాఖకు మంత్రిగా ఉన్నానని చెప్పడానికి సిగ్గుపడుతున్నానని, వ్యవసాయశాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఇవాళ సాయంత్రం జాబిలీ హాలులో ట్రాక్టర్ల యజమానుల సభలో మాట్లాడుతూ తెలియ జేశారు.

ట్రాక్టర్లు కొనుక్కోవడానికి అప్పులిచ్చి, పరిధానాలు, టైర్లు దొరకక మూలపడిఉండగా 5,6 రోజుకు అప్పులు చెల్లించమని అధికారులు అప్పులు వేలంవెయ్య సిద్ధపడుతుండగా తాను అసలేని స్థితిలో ఉన్నానని, వ్యవసాయశాఖామంత్రులుగాను, కార్యదర్శులు

(మిగతా 3 వ పేజీలో)

కాలికట్‌లో ఇద్దరి అరెస్టు

కాలికట్, నవంబరు 26: నేటి ఉదయం యిక్కడ పోలీసు సూపరింటెండెంటు కార్యాలయంలోని ఒక సెంట్రీపై సోడాబుడ్లు విసరినందుకు ఇద్దరు వ్యక్తులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

నేటి తెల్లవారు జామున 3 గంటలకు కొందరు వ్యక్తులు కార్యాలయం గేట్లవద్దకు వచ్చారని, వారిలో కొందరు కాపలాకాస్తున్న పోలీసులపై నాలుగు సోడాబుడ్లు విసిరారని తెలుస్తోంది.

కటక్‌లో ఉద్రిక్తత: పోలీస్ కాల్పులు

విద్యాలయాలు, కార్యాలయాలు మూసివేత: కర్ఫ్యూ విధింపు

కటక్, నవంబరు 26:

కటక్‌లో నేటి పుదయంనుండి పుద్రిక్త వాతావరణం నెలకొని వున్నది. నగరంలో పలుచోట్ల గృహదహనాలు, దోపిడీలు జరిగాయి. ఒక కళాశాల సమీపంలో పోలీసులు ఒక కొండు కాల్పుగా ఒక బాలుడు గాయపడ్డాడు. విద్యాలయాలు, కార్యాలయాలను మూసివేశారు. నేటి సాయంత్రంనుండి నగరంలో కర్ఫ్యూ విధించారు.

స్థానిక స్టూడెంట్స్ కళాశాల ప్రాంతంలో విద్యార్థుల గుంపును చెదర గొట్టవలసి పోలీసులు నేటి ఉదయం లాఠీఛార్జి జరిపి, ఆ తరువాత గాలిలో కొన్ని రౌండ్లు కాల్చారు.

కొంత మంది విద్యార్థులను నిన్న కొందరు ప్రజలు కొట్టిన ఉదంతంపై నిరసనగా ఒక పూలేగింపు జరుపవలసిన నేటి ఉదయం కళాశాలవరణలో విద్యార్థులు సమావేశంజరిపారు. విద్యార్థులు తమపై రాళ్లురువ్వినట్లు పోలీసులు చెబుతున్నారు.

చౌధురీ బజార్ ప్రాంతంలో చేరిన ప్రజా సమూహాన్ని కూడా పోలీసులు చెదరగొట్టారు.

నగరంలోని విద్యాసంస్థలు, పోస్టాఫీసులు, యితర కార్యాలయాలు నేడు మూసివేశారు. వాణిజ్య సంస్థలలో వ్యాపారం జరుగలేదు. మామూలు జీవితం స్తంభించి పోయింది.

నగరంలో అనేక ప్రాంతాలలో గృహ దహనాలు దోపిడీలు జరిగాయి. తమకు పూపిరి తిరుగుండా పని తగిలిందని అగ్నిమాపక దళాలు పేర్కొన్నాయి.

నేటి ఉదయం విద్యార్థులు విసిరిన రాళ్ళ వలన ఒక సబ్‌డివిజనల్ అధికారి గాయపడిన అనంతరం పోలీసులు ఒక కళాశాల సమీపంలో జరిపిన కాల్పుల వలన ఒక బాలుడు గాయపడినట్లు యు. ఎన్. ఐ. వార్తా సంస్థ పేర్కొన్నది.

నేటి సాయంత్రం నాలుగు గంటల నుండి రేపు ఉదయం ఏడు గంటల వరకు నగరంలో కర్ఫ్యూ విధించారు.

నిన్నటి సంఘటనల ఫలితంగా పట్టణంలో నెలకొన్న ఉద్రిక్తత నేడు కూడా కొనసాగింది. నిన్న రాత్రి విధింపబడిన 7 గంటల కర్ఫ్యూ నేటి ఉదయంతో ముగిసింది. కర్ఫ్యూను పొడిగిస్తూ మళ్లీ ఉత్తర్వు జారీ కాలేదు. 144వ సెక్షన్ మటుకు అమలులో ఉంది.

పట్టణంలోని విద్యా సంస్థ లన్నింటిని నేడు మూసివేశారు.

ఫ్యాక్టరీల స్తోమతును బట్టి చెరుకునకు ధర చెల్లింపు

కేంద్రం నిర్ణయించింది ఉజ్జాయింపు ధర అని శ్రీ జగజ్జీవనరాం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 26:

కేంద్రప్రభుత్వం చెరుకునకు నిర్ణయించిన కనీస ధర "ఉజ్జాయింపు ధర" మాత్రమేనని, చెరుకు ఉత్పత్తిదారులకు చెల్లించే ధర "ఫ్యాక్టరీల స్తోమతి" కంటె తక్కువగా వుండరాదని వ్యవసాయమంత్రి శ్రీ జగజ్జీవనరాం నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ ఎస్. ఎస్. కొఠారి మరి కొందరు నేడు చెరుకు ధర సమస్యపై లోక్ సభలో తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా వ్యవసాయ మంత్రి ఈ ప్రకటన చేశారు. ప్రభుత్వం చెరుకునకు నచ్చని ధర నిర్ణయించిన ఫలితంగా 150 చక్కెర ఫ్యాక్టరీలు పని చేయడం లేదన్న విషయాన్ని ఈ సావధాన తీర్మానంద్వారా ఈ సభ్యులు వ్యవసాయ మంత్రి దృష్టికి తెచ్చారు.

మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం వారికి సమాధానం చెబుతూ చక్కెర ఫ్యాక్టరీలు చెల్లించవలసిన కనీసపు ధరను మాత్రమే కేంద్రం నిర్ణయించిందన్నారు. చెరుకునకు చెల్లించ వలసినవసలు ధర, బెల్లం, ఖండసారి ఉత్పత్తి దారులు రైతులకు చెల్లించే ధరమీద ఆధారపడి ఉంటుందని వివరించారు.

రాజ్యసభలో

వ్యవసాయ శాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో ఒక సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఉత్తరాది చక్కెర మిల్లులు చెరుకు ఆడడం ఆలస్యం కావడం వల్ల చక్కెర పరిశ్రమలో ప్రస్తుతం ఏర్పడిన "ప్రతిష్టంభన తాత్కాలికమైనది మాత్రమే" అని ప్రకటించారు.

చెరుకునకు చెల్లించవలసిన ధరనుగురించి రైతులకు, ఫ్యాక్టరీల యజమానులకు మధ్య సమాలోచనలు జరుగుతున్నవని, త్వరలోనే ఉభయులకు సంతృప్తికరమైన ఒప్పందం కుదరగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రభృతులు సావధాన

(మిగతా 8వ కాలంలో)

పాక్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

రావల్పిండి, లాహోర్, కరాచీలలో బస్సుల దగ్ధం: పోలీసులతో విద్యార్థుల ఘర్షణలు

కరాచి, నవంబర్ 26:

ప్రస్తుతం పాకిస్థాన్‌లో రాజకీయ నాయకుల అరెస్టులకు నిరసనగా నిన్న ఇక్కడ పెద్దయెత్తున ప్రదర్శనలు జరిగాయి. ప్రదర్శకులు బస్సులను తగులపెట్టారు. అయూబ్‌ఖాన్ చిత్రపటాలను చించివేశారు. దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలని నినాదాలు చేశారు.

పరిరోజుల క్రితం అరెస్టు చేసిన నాయకుడు పీపుల్స్‌పార్టీ నాయకుడు జుల్‌ఫికర్ అలీ భుట్టో, తదితర నాయకులను విడుదల చేయాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

లాహోర్‌లో నిన్న విద్యార్థులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ప్రదర్శన జరిపి రెండు బస్సులు తగులబెట్టారు. మరి 50 బస్సులను ధ్వంసం చేశారు.

పాకిస్థాన్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకత్వాన విద్యార్థులు ఈ ప్రదర్శనలు జరుపుతున్నారు.

అయిదు ప్రతిపక్ష పార్టీలతో డెమొక్రాటిక్ ఫ్రంట్ ఏర్పాటు చేయబడింది. వీరు లాహోర్, కరాచీ, రావల్పిండి, పెషావర్ నగరాలలో ప్రదర్శనలు జరుపుతున్నారు.

రావల్పిండిలో విద్యార్థి ప్రదర్శకులు మకాణాలోని అయూబ్ పటాలపు బ్రద్దలు కొట్టి, రెండు బస్సులను ధ్వంసం చేయగా పోలీసులు వచ్చి, ప్రదర్శకులను చెదరగొట్టారు. విద్యార్థులపై, పోలీసులు బేటాలు ప్రయోగించారు.

పశ్చిమ పాకిస్థాన్‌లో అల్లర్లు ప్రేరేపిస్తున్నారన్న ఆరోపణపై శనివారం 13 వ లేగిన భుట్టోను అరెస్టు చేశారు.

(6వ కాలం తరువాయి)

ఎల్మాణం ద్వారా, చెరుకునకు చెల్లించవలసిన కనీసపు ధరను పెంచాలన్న వాదనను మంత్రి అంగీకరించలేదు. అయితే స్టాంటాల్‌కు రు. 7.37 చొప్పున నిర్ణయించిన కనీసపు ధర "ఉజ్జాయింపు ధర" మాత్రమేనని, ఈఏడాది చక్కెర ఫ్యాక్టరీలు ఇంకను మించిన ధరను చెల్లించడం సాధ్యపడ గలదని కూడా ఆయన అన్నారు.

కేంద్రం నిర్ణయించిన కనీసధరకంటే హెచ్చుధరను చక్కెరఫ్యాక్టరీల నుంచి చెరకు ఉత్పత్తిదారులు పొందవలసి వుచ్చునాట నిజమని వ్యవసాయమంత్రి శ్రీ జగజ్జీవనరామ్, లోకసభ సూచనమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో అంగీకరించారు. చక్కెరపై పన్నిక కంట్రోలు నిధాన్ని కొనసాగిస్తున్నందున, చెరుకును హెచ్చుధర చెల్లించడం ఫ్యాక్టరీలు కష్టం కావన్నారు.

కర్నూలులో ఉభయ సభలలోను, నేడు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు ప్రభుత్వ విధానాన్ని విమర్శించి, రైతులకు గిట్టుబాటు ధర తప్పనిసరిగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర, తెలంగాణా సమస్యల పరిష్కారం

—ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 26:

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటిసాయంత్రం ఆనంద నిలయంలో ఆంధ్ర తెలంగాణా సమస్యల పరిష్కారాన్ని గూర్చి మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షుడు, ఎదురు కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజుతో నాలుగు గంటలపేపు సమావేశం జరిపారు.

సమావేశానికి హాజరైనవారిలో రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు, సంచాయతీరాజ్య మంత్రి శ్రీ టోట రామస్వామి, విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, వైద్యశాఖామంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ, పరిశ్రమలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ అరిగే రామస్వామి, కమ్యూనికేషన్‌మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, కార్మికమంత్రి శ్రీ కె. ఎ. నారాయణరెడ్డి, జనసంబంధశాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, నీటిపారుదలశాఖామంత్రి శ్రీ సిద్దారెడ్డి, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ పాలకూరి రామారావు, ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, డాక్టర్ టి. ఎన్. సూర్యం, కె. అచ్యుతరెడ్డి, బి. పాపిరెడ్డి, టి. పురుషోత్తమరావు, రాజ రామనాథం ప్రభృతులు ఉన్నారు.

సమావేశంలో మొదట తెలంగాణా ఏర్పడిన ఉద్యోగాల భర్తీలో నియమించబడిన 300 మంది ఆంధ్రప్రాంతీయుల భవిష్యత్తు గూర్చి ఆలోచించారు.

ఈ సంవత్సరాలకన్నా తక్కువ సర్వీసు ఉన్నవారిని తొలగించాలా లేదా, అడుగునుంచి తొలగించడంలో తక్కువ ఉన్నవారిని ఏజెన్సీతం తీసివేయటమా అని చర్చించి, అడుగునుంచి తీసివేయడమే బాగుంటుందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. విద్యావిషయం ప్రాంతానికి సంబంధించిన ప్రాంతీయ నిబంధనలను అమలుపరచే రీతిను సమావేశం పరిశీలించింది. అనేక సంవత్సరాలుగా తెలంగాణా ప్రాంతంలో స్థిరపడిన ఆంధ్రులు తమ తమ పిల్లల చదువు విషయంలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారానికి, కనీసం సంఖ్యను పెంచటమా లేక సరిగ్గా నర్సుదాలు చేస్తే బాగుంటుందో సమావేశంలో చర్చించారు.

సమావేశానికి శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, టి. లక్ష్మీకాంతరావు, పి. నరసింగరావు, బి. వెంగళరావు, బాంకోటి రంగారెడ్డి, కె. ఎస్. నారాయణ, శ్రీమతి లక్ష్మీబాయి, అర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రమేశ్, ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎల్. హోలర్ హాజరయ్యారు.

ఒప్పందం

ముఖ్యమంత్రి పెద్దిడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 26: తెలంగాణా సమస్యల విషయంలో, ఆంధ్ర, తెలంగాణా వాదులు ఒక ఒప్పందానికి వచ్చారని, మరి రాలు క్రమంగా ప్రకటిస్తారు ప్రకటిస్తారు ఈ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి తమ ఆధ్వర్యంలో ఉభయ ప్రాంతాల నాయకుల సమావేశాలు జరిపారు.

వేరుసెనగ ధర స్థిరీకరణకు చర్య

లోక్‌సభలో వ్యవసాయ మంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 26: వేరుసెనగ బిడ్డతుధర నిర్ణయం సమస్య కేంద్రప్రభుత్వ పరిశీలనలో వుందని వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో ప్రకటించారు.

వేరుసెనగ ఉత్పత్తి ధరలు తగ్గిపోవడంపై శ్రీ ఎన్. పి. చెంగల్వరాయుడు నేడు లోక్‌సభలో లేవనెత్తిన ఉపన్యాసం మంత్రి సమాధానమిస్తూ, ఖర్చు నిర్ణయం కేంద్రప్రభుత్వం పరిశీలించగలదని వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండే మీడియా గోష్ఠిలో ప్రకటించారు.

వేరుసెనగ ఉత్పత్తి ధరలు తగ్గిపోవడంపై శ్రీ ఎన్. పి. చెంగల్వరాయుడు నేడు లోక్‌సభలో లేవనెత్తిన ఉపన్యాసం మంత్రి సమాధానమిస్తూ, ఖర్చు నిర్ణయం కేంద్రప్రభుత్వం పరిశీలించగలదని వ్యవసాయశాఖలో మంత్రి శ్రీ ఎ. పి. షిండే మీడియా గోష్ఠిలో ప్రకటించారు.

శ్రీకాకుళం జిల్లాలో ఉగ్రవాదుల దాడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 26:

శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకాలో గిరుపచ్చ అనే గ్రామంపైకి ఉగ్రవాద కమ్యూనిస్టులు ఆదివారం దాడిజరిపి, కొన్ని గృహాలు కొల్లగొట్టి ప్రయత్నం జరిపినట్లు నేడు అధికారవర్గాలు అందించి.

ఈ ఉగ్రవాదులు సంపేట తాలూకాలోని ఒక్క బొడ్డుపాలు పత్తిపాడు, మర్రిపాడు, రాజాం అనే గ్రామాలకు వెళ్లినట్లు చెప్పబడుతున్నది. ఈ దాడితో సదరు గ్రామస్థులు గాయపడ్డారట. ఒక వైద్యుడు సహాయంపై పెద్ద ఎత్తున వారు దాడి చేశారు. గ్రామంలో పోలీసు పహరా కాస్తున్న సంటలో అలు పోలీసులు కొట్టుకుపోయారు. ఈ దాడి జరిపిన వారికోసం పోలీసు కూడా వెళ్లారు.

వెంటనే పోలీసు అధికారులు అదనపు బలగాలను రప్పించి, ఆ గ్రామానికి పోలీసు పహారా ఏర్పాటు చేశారు. ఆ ఉగ్రవాదులు ఎక్కడ దాగివున్నారు అనే విషయం తెలియలేదు. ఆ ఉగ్రవాదులు ఎవరు అనే విషయం కూడా తెలియలేదని వారు ఆ గ్రామాలలో ఎక్కడా కనిపించలేదు.

ఆ ఉగ్రవాదులు వచ్చిన వెంటనే, ప్రజలు హింసాయుత చర్యలకు దిగకూడదు. శాంతియుతంగా వారి చర్యలు తిప్పి కొట్టవలసి ఉన్నదని ప్రజలకు విజ్ఞప్తి చేశారట. ఉపద్రవం జరగకుండా ఉండడానికి తెలియకుండానే వారు ఆ గ్రామాలలో ఎక్కడా కనిపించలేదు.

నవంబరు 30 విడుదల
కడుపుబ్బ నవ్వు పుట్టించే వినోద భరిత చిత్రం
గలాటా పెళ్లిళ్లు
దర్శకత్వం సి. వి. రాజేంద్రన్
రచన అనిసెట్టి
ఎడిటా కంబైన్స్ రిలీజ్

తప్పక చూడండి!
హృదయాన్ని కదిలించే బుర్రకథ!
నన్నడు విన్నని...ఎన్నడు కనని మనోద్రావక కథ విన రండి!
కథకాదు! కట్టుకథ కాదు! ఓరోజు నడిజాడ్డున నడిచిన మనపాపికథ
బంగారు సంకెళ్లు

ఆకాశవాణి

గురువారం, నవంబరు 28

హైదరాబాద్ -ఎ

ఉ—6.30 వందేమాతరం 6.10 భక్తి రంజని 7.15 సంగీతశిక్షణ 7.30 సంస్కృతం పాటలు 7.55 సూక్తిముక్తావళి 8.50 తె. రాజ్యలక్ష్మి.

మ—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తె. రాజ్యలక్ష్మి 1.40 చిత్రసీమ.

సా—5.55 స్థానిక వార్తలు 6.05 ప్రాంతీయవార్తలు 6.25 ముఖ్యవార్తలు 6.30 బాలవిహార్ 7.15 పురాణకాలక్షేపం 7.30 చిత్రసీమ 7.45 రాగం, తానం, పల్లవి 9.15 భీష్ముడి రిలే 9.30 అఖిలభారత నాటకం 10.40 జనగణమన..

హైదరాబాద్ - బి

మ 2.00 కార్యక్రమ వివరణ 2.20 సారంగి 2.50 సుగం సంగీత్.

రా—8.00 ఆప్కీపసంద్ 8.40 సారంగి 9.00 చిత్రపట్ 10.00 శాస్త్రీయ సంగీత్ 10.30 జనగణమన.

విజయవాడ

ఉ—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలపనులు 7.15 సంగీత శిక్షణ 7.30 హైదరాబాద్ వలె 7.45 జహూర్ వాణి.

మ—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 ఎ. జయలక్ష్మి వీణ.

సా—5.55 స్థానిక వార్తలు 6.15 గ్రామలక్ష్మి 6.30 చిత్రతరంగిణి 7.15 పంచమీలు 7.45 రాగం, తానం, పల్లవి. 8.40 గాయత్రి 9.15 అఖిలభారత నాటకం 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

ఉ—6.00 వందేమాతరం 7.00 వేణువు 7.30 వయోలిన్ 8.30 తాళవాద్యకచేరి 8.45 రూపకం 9.15 ఎస్.ఎస్.నారాయణన్ 9.45 వద్యపటనం 10.00 జానమ్మాడేవిక్ 10.30

(మిగతా 8వ కాలంలో)

ఆంధ్రరాష్ట్రము, నెల్లూరు మరియు మద్రాసుప్రజలారా! మీ సమీపంలోనున్న మీ జబ్బుల కన్నింటికి కవిరాజ పండిత్ దుర్గాదత్తశర్మ వైద్య వాసుతిని సంప్రదించండి.

హైదరాబాద్: 1 డిసెం (సా. 4 నుండి 7 వరకు) మరియు 2 డిసెం (ఉ. 7—30 నుండి మ. 1 వరకు మరియు సా. 4 నుండి 7 వరకు) రాజ్ మహల్ హోటల్, కింగ్ కోటి రోడ్, ఫోన్ : 35591.

వరంగల్: 3 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) హోటల్ సుందర్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్ రోడ్, ఫోన్ 262.

ఖమ్మం: 4 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) మైసూర్ కేఫ్, బస్టాండ్ దగ్గర, ఫోన్ : 166.

ఏలూరు; 5 డిసెం (ఉ.7—30 నుండి సా. 5 వరకు) వసంత్ మహల్ లాడ్జి, ఫోన్ : 90 ఎ

కాకినాడ: 6 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) ఉడిపి లాడ్జి, లింక్ స్ట్రీట్, ఫోన్ : 368.

విశాఖపట్నం: 7 డిసెం (ఉ. 7—30 నుండి మ. 1 వరకు & సా. 4 నుండి 7 (హోటల్ పూటి, దాబా గార్డెన్స్, ఫోన్ : 2493.

రాజమండ్రి; 8 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) శాంతి నివాస్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, ఫోన్ 267.

భీమవరం; 9 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) శంకర్ కేఫ్, తాలూకా ఆఫీసు రోడ్, ఫోన్ : 118.

విజయవాడ : 10 డిసెం (ఉ. 7—30 నుండి మ. 1 వరకు మరియు సా. 4—00 నుండి రా. 7—00 వరకు) సెర్కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్:3286.

గుంటూరు: 11 డిసెం (ఉ. 7—30 నుండి మ. 1 వరకు & సా. 4 నుండి 7) ఉడిపి కృష్ణ భవన్, స్టేషన్ రోడ్, ఫోన్ : 181.

ఒంగోలు : 12 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) హోటల్ అభిరామ్, జి. టి. రోడ్, ఫోన్ : 171.

నెల్లూరు : 13 డిసెం (ఉ.7—30 నుండి సా. 4) శ్రీ కోమల లాడ్జి, కవరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎదురుగా ఫోన్:376.

తిరుపతి: 14 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) బాలాజీ లాడ్జి, ఫోన్ : 4.

కదిరి: 15 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) జైరామ విలాస్, పోస్టాఫీస్ రోడ్.

కర్నూలు: 16 డిసెం (ఉ.7—30 నుండి 5 వరకు) ఉడిలాండ్స్ హోటల్, ఫోన్ : 220.

అనంతపూరు: 17 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) హోటల్ ఆరాం, బోర్డింగ్ & లాడ్జింగ్, న్యూటౌన్, ఫోన్ : 218.

మదనపల్లి : 18 డిసెం (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) అశోకా హోటల్.

వెల్లూరు: 19 డిసెం (ఉ. 7—30 నుండి సా. 4 వరకు) మణీస్ మాన్షన్స్, గాంధీ రోడ్, ఫోన్ : 1103.

మద్రాసు: 20 & 21 డిసెం (ఉ. 7—30 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) ఉడ్లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్ : నెం. 83111.

విమానం కూడా ఆలస్యం కాకుండుటకు వీరు విమానంలోనే ప్రయాణం చేస్తారు. పై తేదీలు గుర్తించి వారి ప్రశస్తమైన వైద్య సలహాలు పొందండి.

* గుండెజబ్బులు * నరముల దౌర్బల్యము * విషరక్తములు * జీర్ణకోశవ్యాధులు * మతిభ్రమ * మూర్ఛ * అతిమూత్రము * శ్వేతకుష్ఠు * భగందరము * ఉబ్బసము * మూలశంక * గుండెదౌర్బల్యములు వగైరాకు సంప్రదించండి.

K. LIAPHARMACY, Navratna Chowk, Jullundur City.

KP-NP-12

పోలవరం పంచాయితీ

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా బందరు తాలూకా పోలవరం పంచాయితీలో యీ దిగువ నుదహరించిన సామానులు సప్లయి చేయుటకు 6-12-68 సాయంత్రం గం. 4-00 ల వరకు పంచాయితీ అధ్యక్షునివే గాని వారిచేత అధికారం పొందిన వారివే గాని సీలువేసిన టెండర్లు అందుకోబడును. అదే సాయంత్రం గం. 4-30 నిలకు హాజరుగా వున్న టెండరుదార్ల ఎదుట టెండర్లు తెరువబడును. వివరములు ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.

2 × 20 డబ్లియు ఫ్లూరెసెంటులాంపు క్రేట్సు సప్లయి 12 నంబర్లు.

ధరావతు: రు. 120-00.

కొల్లిపర హనుమంతరావు
సర్పంచ్.

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్

టెండరు నోటీసు

"గూల్లికొండ వద్ద గల రైల్వే కల్వర్ట్సు వెడల్పు చేయు పనికి" అనుభవము గల కంట్రాక్టర్లు నుండి నిర్ణీత ఫారములలోనీలు వేసిన టెండర్లు చీఫ్ ఇంజినీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 17—12—68 తేదీ మ. 3 గంటల వరకు అందుకొనబడి, అదే రోజు మ. 3—05 గంటలకు టెండరు కమిటీ వారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పనిచేయుయే దినములందైనను టెండరు సెట్టు ఒకటికి రు. 10 (పది రూపాయలు మాత్రం) వంతున (పోస్టులు చార్జీలతో సహా) పైన్నాన్సియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి చెల్లించి పొందిన రశీదును దరఖాస్తుతో పాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజినీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారి నుండి పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు యేండ్ల లోనూ ఇటువంటి పనులకు రు 50,000 విలువకు తక్కువగాకుండా చేసినట్లు తగిన బుజువును దరఖాస్తుతో పాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపర్చి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు.

ఎస్టిమేటు మొత్తం రు. 45,150/—

చీఫ్ ఇంజినీర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (రోడ్లు) డిపార్టుమెంటు

టెండరు వాయిదా ప్రకటన

లింగంగుంట్ల కెనాల్స్ సర్కిలు టెండరు నోటీసు నెం. 4/68-69, కాకెంపూడి కెనాల్స్ సర్కిలు టెండరు నోటీసు నెం 2/67—68 ప్రకారం, ఈ క్రింది పనులకు పిలువబడిన టెండర్లు దిగువ తెలిపినట్లుగా వాయిదా వేయబడినవి.

(1) జవహరు కాలువ (నాగార్జునసాగర్ కుడికాలువ) పై 105—1—401 వద్ద దువ్వలేరు ఆక్విడక్టు కట్టుట.

(2) జవహరుకాలువ (నాగార్జునసాగర్ కుడికాలువ) పై 108—7—561 (ప్రస్తుతపు పై 108—6—250) వద్ద తీగలేరు ఆక్విడక్టు కట్టుట.

(3) జవహరు కాలువ (నాగార్జునసాగర్ కుడికాలువ) పై 110—1—501 వద్ద గుండ్లకమ్మ ఆక్విడక్టు కట్టుట.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు ఆఫీసు పనిచేయుయే దినములందైనను టెండరు సెట్టు ఒకటికి రు. 10 (పది రూపాయలు మాత్రం) వంతున (పోస్టులు చార్జీలతో సహా) పైన్నాన్సియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి చెల్లించి పొందిన రశీదును దరఖాస్తుతో పాటు జతపరచి పంపి, చీఫ్ ఇంజినీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారి నుండి పొందవచ్చును.

టెండరు దారు గడచిన మూడు యేండ్ల లోనూ ఇటువంటి పనులకు రు 50,000 విలువకు తక్కువగాకుండా చేసినట్లు తగిన బుజువును దరఖాస్తుతో పాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపర్చి పంపని యెడల టెండరు ఫారములు జారీ చేయబడవు.

టెండరు మొత్తం రు. 45,150/—

చీఫ్ ఇంజినీర్.

టెండరు తేదీలు తరువాత తెలియజేయబడును.

టెండరు ఫారములు జారీ చేయబడు దినములు 10—1—69 నుండి 31—1—1969 వ సాయంత్రము 4 గం. వరకు.

టెండరు ఫారములకు దరఖాస్తులు చేయవలసిన తుదితేది 2—1—69

టెండరు ఫారములు 10—1—69 లేదా కుదువపరి ఆఫీసు పనిచేయు దినములలో ఆఫీసు తెరచియుండు వేళలలో సప్లయి చేయబడును. టెండర్లు తీసుకొనుటకు టెండరు ఫారములు సప్లయి చేయబడవు.

పైన తెలియపరచిన టెండరు నోటీసులలోని ఇతర వివరములలో మార్పులేదు.

పైన తెలియ పరచిన పనులు గుంటూరు సర్కిలుకు మార్చబడినందున, టెండర్లు శ్రీ సూపరింటెండింగు ఇంజినీరు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు—గుంటూరు—4 వారికి పంపవలెను.

(సం) పి. వి. రావు,
సూపరింటెండింగ్ ఇంజినీరు, నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిలు, గుంటూరు.

గుంటూరు—4
22-11-1968

తుఫాను బాధితులకు ప్రభుత్వ సహాయం తక్షణావసరం

శాసనసభలో పలువురు సభ్యుల నిశితవిమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 26: శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు, నెల్లూరు ప్రాంతాలలో తుఫానువలన యేర్పడిన నష్టాన్ని గురించి అధికారులు తయారు చేసిన లెక్కలు అవాస్తవికంగాను, హాస్యాస్పదంగాను వున్నవని ప్రతిపక్షాల శాసనసభలో పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

ఇందు గురించి ఒక నివేదిక బృందంచేత, క్షుణ్ణంగా పునర్విచారణ జరిపించమని ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

తుఫానువల్ల ఏర్పడిన పరిస్థితిపై సభలో రెండు గంటలసేపు జరిగిన చర్చలో పాల్గొంటూ సభ్యులు పైవిధంగా అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గూర్చి చర్చకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, తదితరులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలన్నిటినీ వేసి, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, రెండు గంటలచర్చకు అవకాశమిచ్చారు.

క్షతగాత్రులకు సహాయం అందజేయుడంలో వివక్షతమయిన జాప్యం జరిగినదని కొందరు ప్రతిపక్ష సభ్యులు తీవ్రవిమర్శన తెలియజేశారు. నష్టం అపారంగా వున్నందువలన కేంద్రంనుంచి తగినంత ఆర్థికసహాయం కోసం రాష్ట్రప్రభుత్వం గట్టిగా ఒత్తిడి చేయాలని వారు వాదించారు.

తక్షణ సహాయం అందజేయడంలో జరిగిన జాప్యం విషయంలో, శ్రీకాకుళం జిల్లాలో దెబ్బతిన్న మూడు తాలూకాలలో సోంపేట తాలూకాకు చెందిన ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ముఖ్యంగా పలుమార్లు తీవ్రమైన అగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఈ జాప్యం క్షమార్హం కాదని శ్రీ లచ్చన్న తీక్షణస్వరంతో అన్నారు.

శ్రీ లచ్చన్న చర్చను ప్రారంభిస్తూ, బాధితులకు యిస్తున్న సహాయం పరిమాణం బహుస్వల్పంగా వున్నందున, ఈ సహాయాన్ని బాగా పెంచడం అవసరమని నొక్కి చెప్పారు. రాష్ట్రప్రభుత్వం మంజూరు 50 లక్షల రూపాయలైనా మంజూరుచేసి, కేంద్రంనుంచి కనీసం 10 కోట్ల రూపాయలు వచ్చేటట్లు చూడాలని ఆయన కోరారు. సహాయచర్యలు చేపట్టడానికి సిబ్బంది చాలకుండా వున్నదని అదనపు సిబ్బందిని నియమించాలని కూడా ప్రతిపక్ష నాయకుడు విజ్ఞప్తి చేశారు.

ఈ ఆపదవల్ల కలిగిన దారుణ పరిస్థితిని ప్రభుత్వం సరిగా గుర్తించి, వ్యవహరించడం లేదని ఆయన అతి నిశితంగా విమర్శించారు.

నష్టం గురించి అధికారులు వేసిన అంచనాలు సత్యదూరమైనవని చెబుతూ, కొబ్బరి తోటలు దెబ్బతిన్న ప్రాంతం పదమూడువేల ఎకరాలని, 3,35,644 చెట్లని అధికార నివేదికలోవున్న అంకెలు వాస్తవ పరిస్థితిని విశదీకరించడం లేదని శ్రీ లచ్చన్న అన్నారు.

అధికార అంచనా ప్రకారం కనీసం పది వేలమంది ఎకరాల ప్రాంతం చిన్నాభిన్నమైనదనీ, ఒక్కొక్క ఎకరానికి అరవై చెట్లు వుంటాయనీ, అంటే తొమ్మిదిలక్షల చెట్లలో కనీసం ఏడులక్షల చెట్లు చిత్తయిపోయాయని శ్రీ లచ్చన్న వాదించారు.

ఇదేవిధంగా తీడి, కంది మొదలగు పంట భూముల విషయంలో కూడా జరిగిందని ఆయన అధికార అంచనాలు పేర్కొంటూ వివరించారు. ఒక్కొక్క కొబ్బరిచెట్టు కనీసం మూడు వందల రూపాయల ఖరీదు చేస్తుందనీ, వాటి మొత్తం నష్టం ఆవిధంగా కనీసం 21 కోట్ల రూపాయలు వుంటుందని ఆయన అన్నారు.

ఈ కొబ్బరిపంట మళ్లీ పూర్తిగా కాయడానికి రావాలంటే కనీసం ఎన్నేండ్లు పడుతుందనీ, అలాగే జీడిపంటకు అయిదేళ్లు పడుతుందనీ యిన్ని సంవత్సరాలపాటు పేదలం పీటిపై జీవించే కడుపేద కుటుంబాలు ఏవిధంగా గడపాలని ప్రతిపక్ష నాయకుడు ఆవేదనతో అడిగారు.

పంటలు, పశువులు, ఇళ్లు, జీవనాధారాలే ముఖ్యంగా అవసరమైన వస్తువులు, రూపాలు లేకుండా ధ్వంసమైనవనీ, యావత్సంతి ప్రజలు శోకతప్తులై వున్నారని ఆయన చెప్పారు. ఈ విషమపరిస్థితి ప్రభుత్వ వైఖరిని కలిగించలేకపోవడం అత్యంత శోచనీయమని ప్రతిపక్ష నాయకుడు అన్నారు.

జిల్లాకలెక్టర్ నివేదిక జాగ్రత్తగా పరిశీలిస్తే, దెబ్బతిన్న ప్రాంతాలలో ఆయన స్వయంగా తిరగలేదని తేలుతోందని అన్నారు. "ఈ ఉదాసీనత, ఈ అశ్రద్ధ, అసమర్థుల ఎందువలన? మీలో చలనం లేదా?" అని శ్రీ లచ్చన్న ప్రశ్నించారు. అక్టోబరు 27, 28 తేదీలలో వీచిన గాలి జరిగినే, 4 వ తారీఖు వరకు కలెక్టర్ కదలకపోవడం, 30 వ తేదీ ఆయన ప్రభుత్వానికి నివేదికం పంపితే, ప్రభుత్వం ఆరవతేదీవరకు సహాయాన్నివారికి పట్టించుకోకపోవడం, ఆ ఆరవతేదీన కూడా ఒకటి రెండు గ్రామాలలోమాత్రం నవంబరు 20 వ తేదీవరకు అన్ని గ్రామాలలో చురుకుగా సహాయం అభించకపోవడం ఎందుకు జరిగిందని శ్రీ లచ్చన్న ప్రశ్నించారు.

ఇదంతా చిత్తశుద్ధి లోపించడమేనని చేసిన ఆరోపణలు సరైనవి కావని ఆయన అన్నారు. ఈ విషయాన్ని గురించి అధికారులు తప్పు ఒప్పుకోవలసి వస్తుందని ఆయన అన్నారు. తుఫానువల్ల దెబ్బతిన్నవారిలో జాలర్లవైన ప్రభుత్వం ప్రత్యేక సానుభూతిని చూపాలని ఆయన కోరారు.

శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూ) మాట్లాడుతూ, బాధితులకు జరుగవలసిన న్యాయమైన సహాయాన్ని గూర్చి సిఫారసు చేయడానికి ఒక సంఘాన్ని నియమించమని అడిగారు.

శ్రీ పోతుల సుబ్బయ్య (కాంగ్రెస్) ఈ సమస్యను గురించి ఆంధ్ర పార్లమెంటు సభ్యులకు వివరించి, వారిద్వారా కేంద్రం సహాయం కోసం వత్తిడి చేయించమని సూచించారు.

శ్రీ కాజ రామానందం (డి. ఎస్) ప్రతిపక్ష సభ్యులు. ఈ సమస్యలో శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు, నెల్లూరు ప్రాంతాలలో తుఫానువలన యేర్పడిన నష్టాన్ని గురించి అధికారులు తయారు చేసిన లెక్కలు అవాస్తవికంగాను, హాస్యాస్పదంగాను వున్నవని ప్రతిపక్ష సభ్యులు నిశితంగా విమర్శించారు.

ఇందు గురించి ఒక నివేదిక బృందంచేత, క్షుణ్ణంగా పునర్విచారణ జరిపించమని ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

తుఫానువల్ల ఏర్పడిన పరిస్థితిపై సభలో రెండు గంటలసేపు జరిగిన చర్చలో పాల్గొంటూ సభ్యులు పైవిధంగా అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గూర్చి చర్చకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, తదితరులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలన్నిటినీ వేసి, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, రెండు గంటలచర్చకు అవకాశమిచ్చారు.

క్షతగాత్రులకు సహాయం అందజేయుడంలో వివక్షతమయిన జాప్యం జరిగినదని ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

తుఫానువల్ల ఏర్పడిన పరిస్థితిపై సభలో రెండు గంటలసేపు జరిగిన చర్చలో పాల్గొంటూ సభ్యులు పైవిధంగా అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గూర్చి చర్చకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, తదితరులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలన్నిటినీ వేసి, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, రెండు గంటలచర్చకు అవకాశమిచ్చారు.

శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ ఏడాది కొంతకాలం క్షామం, మరికొంత కాలంలో తెరుపార్లు తుఫాను రావడం రాష్ట్రప్రజల దురదృష్టమని చెప్పారు. ఈ విపత్తులు ఎదిహాపేనజేదోరణిలో, ప్రభుత్వం చూపుతున్న అలసత్వం ఈ రాష్ట్రప్రజలు సహిస్తున్నారుగాని, చేవుడు మాత్రం సహించదని శ్రీ నాదిలాల అన్నారు.

సహాయంకోసం కేంద్రప్రభుత్వాన్ని ఈ రోజు వరకు రాష్ట్రప్రభుత్వం గట్టిగా ఎందుకు అడగ లేకుండా ఉన్నదో అవగాహన కావడం లేదని ఆయన అన్నారు. తుఫానువల్ల దెబ్బతిన్నవారిలో జాలర్లవైన ప్రభుత్వం ప్రత్యేక సానుభూతిని చూపాలని ఆయన కోరారు.

శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూ) మాట్లాడుతూ, బాధితులకు జరుగవలసిన న్యాయమైన సహాయాన్ని గూర్చి సిఫారసు చేయడానికి ఒక సంఘాన్ని నియమించమని అడిగారు.

శ్రీ పోతుల సుబ్బయ్య (కాంగ్రెస్) ఈ సమస్యను గురించి ఆంధ్ర పార్లమెంటు సభ్యులకు వివరించి, వారిద్వారా కేంద్రం సహాయం కోసం వత్తిడి చేయించమని సూచించారు.

శ్రీ కాజ రామానందం (డి. ఎస్) ప్రతిపక్ష సభ్యులు. ఈ సమస్యలో శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు, నెల్లూరు ప్రాంతాలలో తుఫానువలన యేర్పడిన నష్టాన్ని గురించి అధికారులు తయారు చేసిన లెక్కలు అవాస్తవికంగాను, హాస్యాస్పదంగాను వున్నవని ప్రతిపక్ష సభ్యులు నిశితంగా విమర్శించారు.

ఇందు గురించి ఒక నివేదిక బృందంచేత, క్షుణ్ణంగా పునర్విచారణ జరిపించమని ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

తుఫానువల్ల ఏర్పడిన పరిస్థితిపై సభలో రెండు గంటలసేపు జరిగిన చర్చలో పాల్గొంటూ సభ్యులు పైవిధంగా అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గూర్చి చర్చకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, తదితరులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలన్నిటినీ వేసి, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, రెండు గంటలచర్చకు అవకాశమిచ్చారు.

క్షతగాత్రులకు సహాయం అందజేయుడంలో వివక్షతమయిన జాప్యం జరిగినద

తెలంగాణ ఒప్పందం అమలుకు నిర్దిష్ట విధానం ముఖ్యం

శాసనసభలో శ్రీ గౌతులచ్చన్న విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" విలేకరి) హైదరాబాదు, నవంబరు 26

తెలంగాణా అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి వెంటనే రెండు ప్రాంతాల నాయకులను సమావేశపరచి పెద్ద మనుషుల ఒప్పందం అమలు విషయంలో ఒక నిర్దుష్టమైన విధానం రూపొందించడం అత్యావశ్యకమని నేడు రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న చెప్పారు.

ఇది సత్వరం జరుగని పక్షంలో రాష్ట్రంలో అతి తీవ్ర పరిణామాలు వాటిల్ల గలవని ఆయన గట్టిగా హెచ్చరించారు.

ముఖ్యమంత్రి ఒక సమన్వయ విధానం ప్రస్తుత శాసన సభ సమావేశం ముగిసేలోగా ప్రకటించడం శ్రేయస్కరమని ఆయన నొక్కి చెప్పారు.

గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై రెండవ నాటి చర్చలలో పాల్గొంటూ పెద్ద మనుషుల ఒప్పందం అమలుచేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.

తెలంగాణాకు అన్యాయం జరిగిందనే వాస్తవాన్ని ప్రభుత్వం అంగీకరించక తప్పదన్నారు. ఈ ప్రభుత్వ లోప ఫలితంగా ఆంధ్ర తెంగాణా ఉద్యోగులు కష్టించి పడడం క్షమార్హం కాదని శ్రీ లచ్చన్న ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

ఇది కరువు, తుఫాను వల్ల ఏర్పడిన విపత్కరకంటే ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ప్రజలలో ఉద్రిక్తత పెరుగుతున్నది. పరిస్థితి చేయిజారి పోయి విషాద పరిణామాలు తలెత్తబోతున్నాయి. ముఖ్యమంత్రి యీ పరిస్థితిని గుర్తించడం అవసరం. అని ప్రతిపక్ష నాయకుడుఆందోళనతో ఆవేదనతో చెప్పారు. జాతీయ సమైక్యతను గురించి మాట్లాడుకుంటున్న యీ సమయంలో ప్రభుత్వం అప్రమత్తంగా తెలివిగా దీర్ఘంగా ఈ సమస్యను గురించి ఆలోచించాలని శ్రీ లచ్చన్న పదేపదే స్పష్టం పరచారు.

ప్రతిపక్షాల స్థానం

సమస్యల పరిష్కారంలో అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో ఇతర ప్రభుత్వ విధానాల విషయంలో శాసన సభలో ప్రతిపక్షాలకు చెందిన సభ్యులకు ఇవ్వవలసిన స్థానం కల్పించ వలసిన స్థానం ఆ రోజు కారోజుకు లాగా తగ్గిపోతున్నదని శ్రీ లచ్చన్న పిర్యాదు చేశారు.

ప్రతిపక్ష పార్టీల సహాయం సహకారం నలభయ్ కాలాని బహిరంగ చేతికంపై మంచి ఉపన్యాసాలు చేస్తూ ప్రభుత్వ సంప్రతింపుల సంభాషణలో గాని, జిల్లా అభివృద్ధి సంభాషణలో గాని ప్రాతినిధ్యం కలిగించక పోగా కనీసం రూపొందించిన కార్యక్రమాలవిధానాలు గురించి వారి దృష్టికి తేవడం కూడా జరుగక పోవడం విచారకరమని ప్రతిపక్ష నాయకుడు చెప్పారు. ఈ విధంగా శాసన సభ్యులను ప్రతిపక్ష పార్టీలను అగౌరవ పరచడం అమర్యాద చేయడం సబబుగాదని ఆయన అన్నారు.

నదీజలాల విషయంలో జాగు వైఖరి

కృష్ణా గోదావరి నదీ జలాల వివాదం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న "జాగు వైఖరి" రాష్ట్రానికి శ్రేయస్సును చేకూర్చదని శ్రీ లచ్చన్న చెప్పారు. మహారాష్ట్ర, మైసూరు, రాష్ట్రంలకు చెందిన అనేక ప్రాజెక్టులు కేంద్రం ఆమోదించి, అవి అమలు జరిగి పోతుంటే నష్టం ఆంధ్రకు జరుగుతున్నదని ఆంధ్రకు ఒక చుక్క కూడా నీరు లభించని స్థితి ఏర్పడే ప్రమాదం ఉన్నదని ఆయన హెచ్చరించారు.

గాంధి శత జయంత్యుత్సవ కాలంలోనైనా మహాత్ముడు ఆశించిన కుటీర పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలలో పరిఢవిల్లు నెలకొల్పి పేద ప్రజలు స్వయం పోషక శక్తిని స్వయం సమృద్ధిని సాధించేందుకు దోహదం చేయవలెనని ఆయన సూచించారు.

ప్రభుత్వ విద్యా విధానం కూడా శ్రీ లచ్చన్న విశిత విమర్శకు గురయింది. ఈ విధానం ప్రస్తుత యువతరానికి స్వయం పోషక శక్తిని, స్వతంత్ర ఆలోచనా శక్తిని పెంపొందించుకోవడానికి దోహదం చేయలేకపోయిందని విధానమని ఆయన వ్యాఖ్యానించారు. పాఠశాలలు, కళాశాలల నుంచి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే అనేక మంది యువతీయువకులు యీ రోజున రోడ్డు పైన నిరుద్యోగులు దుస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు.

శాంతిభద్రతలు

రాష్ట్రంలో శాంతి భద్రతల విషయాన్ని ప్రస్తావిస్తూ అక్రమ అరాచక ఉద్దేశ్య పూర్వకమైన చర్యలకు నేరాలు బాహ్యులయినటికి, వారు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారయినప్పటికీ ప్రభుత్వం మాత్రం నిర్దాక్షిణ్యంగా దండించవలసి వస్తుందని ప్రతిపక్ష నాయకుడు గట్టిగా చెప్పారు. శాంతి భద్రతల పరిస్థితి ఏమీ బాగా లేదన్నారు.

గవర్నర్ ప్రసంగంలో కరువు గురించి తప్ప లపరాలైన నష్టాన్ని కలుగ చేసిన తుఫానుల గురించి వివరణాత్మకమైన ప్రస్తావన ఏమీ లేక పోవడం అత్యంత విచారకరమని శ్రీ లచ్చన్న చెప్పారు.

దానినిబట్టి తుఫాను బాధితుల విషయంలో ప్రభుత్వ ఆలస్యం, నిర్లక్ష్యతలు వెలితమవుతున్నవని అన్నారు.

ముఖ్యమంత్రి : ప్రసంగాన్ని పూర్తిగా చదవండి.

శ్రీ లచ్చన్న : తుఫానుకు సంబంధించిన విషయాలు చదువుతూ వివరాలు లేకపోవడాన్ని యెత్తి చూపారు. "ఇది కేవలం బహిరంగ సభలలో చేసే మామూలు ఉపన్యాసం" అని అన్నారు. అనాదిగా రాష్ట్రంలో కరువు, తుఫాను వరదలవంటి ప్రకృతి సహజమైన వైపరీత్యాలు సంభవిస్తుంటే వాటిని శాస్త్రబద్ధంగా నివారించడానికి ప్రభుత్వం ఒక విధానం, కార్యక్రమం రూపొందించక పోవడం గర్హనీయమని ప్రతిపక్ష నాయకుడు అన్నారు. కేంద్రప్రభుత్వ సహాయంతో ఇటువంటి విధానం చేపట్టాలన్నారు.

ముఖ్యమంత్రి : ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కొనడానికే ప్రతిపాటా బడ్జెట్‌లో 75 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాము. ఈ కేటాయింపు యీవిధంగా ఉండాలని రెండవ ఆర్థిక సంఘం పరిశ్రాష్ట్రానికి సూచించింది. అవిధంగానే ప్రతి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకృతి సృష్టించే విపరీతాలను ఎదుర్కొనడానికి రాష్ట్రబడ్జెట్‌లో కొన్ని మొత్తాలు కేటాయించడం జరుగుతున్నది.

శ్రీలచ్చన్న : ఈ పద్ధతి కొత్తగా ఈనాడు వచ్చిందికాదు. బ్రిటిష్ పరిపాలనా కాలం నుంచి వస్తున్న పద్ధతి. కాని నేను చెప్పేది శాశ్వత నివారణ పథకం గురించి.

ముఖ్యమంత్రి : మీరు యిందులో ఉన్న ఒక చిన్నదాన్ని గుర్తించాలి. మనం ఇందుకు ఒక వాలుగుకొట్టు రూపాయలు కేటాయించుకొంటామనుకోండి. అది పూర్తిగా ఖర్చు చేసుకుంటేనే కేంద్రసాయం లభిస్తుంది.

ఢిల్లీ వెడితే ముఖ్యమంత్రిని 'అన్నదాత' వచ్చాడని పొడుగుతూ మనమంచి బియ్యం సేకరించుకుపోయే కేంద్రప్రభుత్వం — రాష్ట్రంలోవున్న బియ్యం పంటలు సర్వనాశనమైపోతే కూడా సహాయం మాత్రం చేయకపోవడం విచిత్రమైన విధానమని ప్రతిపక్ష నాయకుడు అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను మాత్రమే బయట పెడ్తున్నదని అన్నారు.

ప్రతి సమితికి ఒక సంవత్సర కాలంగా ఒక్కొక్క రిక్షా చొప్పున అందజేస్తే బాపుల త్యాగకంపని చురుకుగా సాగుతుందని ఆయన సూచించారు.

వనరులు లేవని మొరార్జీ దేశాయ్ సంచి క్రింద వరకు మొత్తుకుంటూనే అర్థంలేని ఖర్చులో కూడిన నాలుగవ ప్రణాళికను చేపట్ట బూనడం ప్రభుత్వ విజ్ఞతను తెలుపడం లేదన్నారు. వనరులు పెంచుకోవడానికి తగిన అవకాశాలను చూపిస్తే, పట్టించుకోలేని— అన్నారు. వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించడానికి ప్రతిపక్షాలు లోగడ సూచిస్తే కాదని ఇప్పుడు అందుకుపూనుకొనబోతున్నట్లు ముఖ్యమంత్రి సూచన చేసి నదిలేస్తున్నారని శ్రీ లచ్చన్న చెప్పారు.

"వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించడం సాధ్యంకాదు"

ముఖ్యమంత్రి : నేను ఆ సూచన చేయలేదు. పత్రికలలో ఎలా వేసుకున్నారో తెలియదు. ఇది వ్యవసాయ రాష్ట్రం. పేద రైతాంగం అనేకమంది ఉన్నారు. ఇక్కడ వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించడం సాధ్యంకాదు. ఈ విషయాన్ని నేను జాతీయ అభివృద్ధి మండలి సమావేశాలలో కూడా స్పష్టం చేసివున్నాను. ఆ వార్తలు పత్రికలలో చూసి స్వతంత్రపార్టీవారే వేయించి ఉంటారని అనుకుంటున్నాను. (సభలో బిగ్గరగా నవ్వులు).

శ్రీ లచ్చన్న ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రంలోవున్న 330 లక్షల జనాభాలోనుంచి 230 కోట్ల ఆదాయం ప్రభుత్వం సంపాదిస్తున్నదని, అంటే తలసరి 75 రూపాయలు వస్తున్నట్లవుతుందని, అందువల్ల వారికి చరిగి మనుగుతున్న ప్రతిఫలం మాత్రం బహు స్వల్పమని చెప్పారు. వనరుల పరిస్థితిని పుష్టిగా చేసుకొనడానికే ప్రణాళికను గురించి ఆలోచించవద్దని ఆయన సలహా చెప్పారు.

డాక్టర్ల ప్రసంగాలు ప్రాక్టీసును రద్దు చేయడంవల్ల ప్రతిపక్ష నాయకుడు హర్షం వెలిబుచ్చారు. అయితేయీ నిషేధాన్ని హర్షయోగ్యంగా శ్రద్ధగా ప్రభుత్వం అమలు చేయడం విషయంలో ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

ఆదాయపన్ను మంత్రులకు వ్రాసే ఉత్తరాలకు సకాలం సమాధానాలు సవాలంలో రావడం లేదని శ్రీ లచ్చన్న ఫిర్యాదు చేశారు. ఈ నిర్లక్ష్యం సమంజసం కాదన్నారు.

శ్రీ బుల్లెయ్య నియామకం

మాజీ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు మాట్లాడుతూ, ఆంధ్రవిశ్వవిద్యాలయానికి పరిపాలనా అధికారి అయిన శ్రీ బుల్లెయ్యను నియమించడం సరయిన నిర్ణయం కాదని అన్నారు. విశ్వవిద్యాలయాలలో ఇటువంటి నియామకాలు చేసేటప్పుడు ప్రభుత్వం విద్యావేత్తలకు, పరిపాలకులుగల వ్యత్యాసాన్ని గుర్తించడం అవసరమని శ్రీ రాజు అన్నారు.

అయితే లగా నియామకం విషయంలో శ్రీ బుల్లయ్యపైన ఏవో దురభిమానంతో తాము లగా అభిప్రాయం వెల్లడించడం లేదని శ్రీ పి. వి. జి. స్పష్టం చేశారు. ప్రభుత్వాధికారులకు విశ్వవిద్యాలయ వ్యవహారాలను గురించి బాగా తెలియదనే అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

సివిల్ సర్జన్‌లు అసిస్టెంట్ సర్జన్‌లు జీతభత్యాలు పెంచమని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధిక భారత వైద్యసర్వీసు ప్రారంభంతో డాక్టర్ల వేతనాల సమస్య పరిష్కారం కానలదని ఆశించారు.

అఖిలభారత వైద్యసర్వీసు, విజ్ఞాన సాంకేతిక వ్యవసాయ సర్వీసులు కూడా ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు. ఇందువల్ల వివిధ ప్రాంతాలవారిని ఆంధ్రప్రదేశ్‌కు రప్పించి ఆంధ్రులను ఇతర ప్రాంతాలకు సంపూర్ణ జాతీయ సమైక్యతను సాధించవచ్చునని అన్నారు.

చండీఘర్‌లో ఉన్నవిధంగా ఒక అఖిల భారతపాస్టుగ్రాడ్యుయేట్ వైద్య సంస్థను నెలకొల్పాలని కోరారు.

కౌరవ సభలో

(1వ పేజీ తరువాయి)

గానూ రాష్ట్రంలోనూ, కేంద్రంలో అధ్వర్యం వహిస్తూ ఉండడమే ఈ దుస్థితికి కారణమన్నారు. తాము సూపర్ డైరెక్టర్, సూపర్ సెక్రటరీగా ఉండడమూ, ప్రజాప్రతినిధిగా ఉండడమూ అని డోలాయమానావస్థలో అప్పుడప్పుడు తమ మనస్సును బాధపెడుతూ ఉంటూవుంటుందని అన్నారు. మొదటి హోదాఅయినట్లయితే, ప్రజావాణిని ప్రతిధ్వనింప చేయలేమని, రెండవ హోదాఅయినట్లయితే తమ అధికారుల వ్యవహారములతో తనుకుమనశ్శాంతి ఉండదని చెప్పారు.

ఇంకా శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రసంగంలో వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ ఏర్పడ్డాక రైతులకు కావలసిన ఎన్నులు విషయంలో ఒక కొత్త వేగంతో పనులు జరుగుతున్నవని, ఇంతవరకు రైతులు సంఖ్య పరిష్కారంలో ఒకవిధమైన నిరుత్సాహం ఉంటూ వచ్చిందని చెప్పారు.

30 సంవత్సరాల క్రితంవరకు వ్యవసాయంపై తగిన గ్రంథాలే రాలేవని, తాము చదువుకొనే రోజులలో కళాశాలలో వ్యవసాయానికి సంబంధించిన విషయంలో 100 కి 70 మార్కులు వచ్చేవని, దానికి కారణం వ్యవసాయంలో తమకున్న అనుభవమేనని తమ అధ్యాపకులు చెప్పేవారు అని శ్రీ రెడ్డి అన్నారు.

ట్రాక్టరు కేటాయింపులో రెండు లేక మూడు వేలకు లభించవలసినది ఆరువేల రూపాయలకు మార్కెట్‌లో అమ్ముతున్నారని, నిబంధనలనేవి వ్యవసాయం చేయగలిగిన, వ్యవసాయదారులకు ఇవ్వవలసిన ఒక నిపుణుల బృందం ఇవ్వవలసిన విధేశాలకు వెళ్ళిందని తెలిపారు.

శ్రీ చిత్తబాను మాట్లాడుతూ ట్రాంబే ఎరువుల కర్మాగారం విస్తరణలో జాప్యానికి కారణం అమెరికన్ కంట్రాక్టు ద్వారా ఈ పని జరగాలని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ పట్టుబట్టడమా? అని

'సింక్లేయర్' కాలధర్మం

ప్రఖ్యాత అమెరికన్ రచయిత

బౌండ్ బ్రూక్ (న్యూజెర్సీ) నవంబరు 26. ప్రఖ్యాత అమెరికన్ రచయిత శ్రీ అప్టన్ సింక్లేయర్ నిన్న నిక్కడొక నర్సింగ్ హోమ్‌లో కన్నుమూశారు.

ఆయన వయస్సు 90 సంవత్సరాలు. నిర్విరామంగా కలం దింపకుండా 'రచన' సాగించారని ప్రతీతి. తన రచనా పుర్వయం సాంఘిక న్యాయం కోసం 63 సం. ల సుదీర్ఘ కాలం పాటు సాగిన పోరాటమని రచయిత స్వయంగా ప్రకటించేవారు.

శ్రీ సింక్లేయర్ సుమారు సంవత్సరంపాటు అనారోగ్యంతో తీసుకున్నారు. సెమర్ సెక్‌లోని నర్సింగ్ హోంలో చికిత్స పొందారు. శనివారం వారు ఆయన సంస్మరణ సభ బవుండ్ బ్రూక్‌లోని సెయింట్ పాల్ దేవాలయంలోజరుగుతుంది.

శ్రీ సింక్లేయర్ జొన్న, తైలం, కార్బన్ మున్నగు అనేకరంగాలలో తన వివర్గులు వ్యాఖ్యలతో పోరాటం సాగించి అనేకసార్లు పదవులకు పోటీలు చేసిన వారు.

1934 లో కాలుకం రోజుల్లో ఆయన కాలిఫోర్నియా గవర్నర్ పదవికాని డెమొక్రాట్‌గా ప్రయత్నం చేశారు. "అదే నేనెదుర్కొన్న ఘోరమైన పరాజయం" అని ఆయనే అంటూ వుండేవారు. అతని నినాదం "కాలిఫోర్నియా పేదరికాన్ని అంతం చేయాలి" అన్నదే.

ఇజ్రేల్‌తో వాణిజ్యం

న్యూఢిల్లీ, నవంబరు 26 : ఇజ్రేల్‌తో వాణిజ్యం చేసుకొనబూనికిటువంటి ఆంక్షలేవీ లోక్‌సభలో కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు ప్రకటించారు.

ఇజ్రేల్‌తో వాణిజ్యం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల గురించి సభ్యులు వేసిన ప్రశ్నలకు శ్రీ దినేష్‌సింగ్ సమాధానం చెబుతూ ఇజ్రేల్‌తో వాణిజ్యం అభివృద్ధికి భారతీయ వర్తకు లెవరైనా కృషి చేయవచ్చునని అన్నారు.

ఇజ్రేల్‌తోవాణిజ్యమందరినిప్రోత్సాహపరచేయాలని ప్రభుత్వం భావించటం లేదని అన్నారు.

మొరార్జీపై భూపేష్ ఆరోపణలు

రాజ్యసభలో వాగ్వాదం

న్యూఢిల్లీ, నవంబరు 26: ప్రసంగచ్యాతుడు అర్థశాస్త్రవేత్త రాబర్ట్ మెక్‌నమారా ఢిల్లీ వచ్చినప్పుడు ఆయనను ఆహ్వానించడానికి భారత ఆర్థికమంత్రి, ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ పాలం విమానాశ్రయానికి వెళ్ళడం ప్రభుత్వ దవుత్య మర్యాదలను ఉల్లంఘించడమేనని నేడు రాజ్యసభలో మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా ఆరోపించినప్పుడు, మొరార్జీ భూపేష్ గుప్తాల మధ్య కొంత వాగ్వివాదం చెలరేగింది.

తన చర్య సమంజసమే నని, దవుత్య మర్యాదలను ఉల్లంఘించినట్లు కాదని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

ప్రపంచ బ్యాంకు బుణాలు స్వీకరించినందున బిల్లులు, తాళాలతో, మెక్‌నమారా సమావేశాలు జరుపడం కూడా సముచిత చర్యేనని ఉపప్రధాని సమర్థించారు.

భారత్ అభివృద్ధి ప్రణాళికలకు ఆర్థిక సహాయం చేయగలనని మెక్‌నమారా హామీయిచ్చారా అని, మన ఆర్థికాభివృద్ధిపట్ల ఆయన అభిప్రాయం ఏమిటో తెలుసుకున్నారా అని శ్రీ ఎ. డి. మణి (ఇండిపెండెంట్) ప్రశ్నించారు.

అంతేగాక, మెక్‌నమారాకు స్వాగతం చెప్పడానికి ఉపప్రధాని పాలం విమానాశ్రయానికి వెళ్లడం, దేశంలో ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేయడం అనుచితమని భూపేష్‌గుప్తా ఆరోపించారు.

మెక్‌నమారా, బిల్లులను కలుసుకునేందుకే కలకత్తా పర్యటన ఏర్పాటు చేయబడిందని కూడా ఆయన ఆరోపించారు.

మన దేశంలో మెక్‌నమారా పర్యటనకు ఏర్పాట్లు చేయడం సముచితమేనని ఉపప్రధాని సమర్థించారు.

ఒక విదేశీయుడు మన దేశాన్ని చూడగోరితే, అందుకు మనం అనుమతించాలని ఇలా చేయడం అతిథ్యమిచ్చిన దేశం బాధ్యత అని కూడా ఆయన చెప్పారు.

తాను మెక్‌నమారాకు స్వాగతం చెప్పడానికి బ్యాంకు ట్రస్టీల బోర్డు గవర్నర్ హోదాలో విమానాశ్రయానికి వెళ్ళానని ఆయన అన్నారు.

"దవుత్య మర్యాదలను మీరు ఉల్లంఘించారు" అని భూపేష్‌గుప్తా తిరిగి రెట్టించగా మొరార్జీ గట్టిగా సమాధానమిస్తూ "మీకు అసలు దవుత్య మర్యాదలు గురించి ఏమీ తెలియదు" అన్నారు.

తాను విమానాశ్రయానికి వెళ్ళివుండకపోతే అప్పుడు కూడా విమర్శించేవారేనని మొరార్జీ అన్నారు.

మెక్‌నమారాతుంచి హామీలు పొందడం తమ ఉద్దేశం కాదని శ్రీ ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు ఉపప్రధాని సమాధానంగా చెప్పారు.

(యు. ఎన్. ఐ.)

రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ

రాజ్యసభలో మంత్రి రఘురామయ్య హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 26 : ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండంలోను, మధ్యప్రదేశ్‌లోని కోర్బాలోను ప్రభుత్వ రంగంలో బొగ్గు ఆధారంగా ఎరువుల కర్మాగారాలను స్థాపించాలని నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచన చేయుతున్నదని పెట్రోలియం, రసాయనిక శాఖా మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడురాజ్యసభలో హామీ యిచ్చారు.

అయితే ఆర్థిక సాంకేతిక సమస్యలు అంతకాల అమలుకు అడ్డు వస్తున్నవని ఆయన అన్నారు. బొగ్గు ఆధారంగా నిర్వహించే ఎరువుల కర్మాగారాల సమస్యం పరిశీలనకు ఒక నిపుణుల బృందం ఇటీవలనే విదేశాలకు వెళ్ళిందని తెలిపారు.

శ్రీ చిత్తబాను మాట్లాడుతూ ట్రాంబే ఎరువుల కర్మాగారం విస్తరణలో జాప్యానికి కారణం అమెరికన్ కంట్రాక్టు ద్వారా ఈ పని జరగాలని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ పట్టుబట్టడమా? అని ప్రశ్నించారు.

శ్రీ రఘురామయ్య సమాధానమిస్తూ ట్రాంబే ఎరువుల కర్మాగారం విస్తరణ అంశం ఇప్పుడు పరిశీలనలో ఉందని అన్నారు.

న్యూఢిల్లీ, నవంబర్ 26 సిమెంట్ పరిశ్రమ యజమానుల ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులు నిన్న ఉదయం కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. టి. లాల్ నాథ్ అధ్యక్షతన రాష్ట్ర సమావేశమై సిమెంటు పరిశ్రమకు సంబంధించిన రెండవ వేతన సంఘ సిఫారసులపై చర్చలు జరిపారు గాని, ఆ సిఫార్సులను ఏ తేదీనుంచి అమలు జరుపాలి అన్న విషయం పై అంగీకారానికి రాలేకపోయారు.

డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్
మద్రాస్-6
వేలం కార్యక్రమమునకు సవరణ నోటీసు
1968 డిసెంబరు నెలలో జరుగబోవు వేలం కార్యక్రమములో సూచన davp 68/417 నెంబరుతో 20-11-68 తేదీన ఆంధ్ర పత్రికలో ప్రకటించిన ప్రకటనకు దరిమిలా, సదరు వేలం కార్యక్రమములోని నెంబరు 1&2 లు చెందిన వేలములు రద్దు చేయబడినవి కావున సదరు నిమిత్తము లేని ప్రకటన ద్వారా తెలియజేయబడ్డారు.
మరియటి పత్ర ప్రకటనలో తెలియజేయబడిన యితర వేలముల కార్యక్రమములందు యెట్టి మార్పులు లేవు.
డైరెక్టరేట్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్
"శాస్త్రి భవన్", నెం. 35, సర్దార్ పటేల్ రోడ్
నుంగంబాకం, మద్రాసు-6.
davp 68/420

ROCKFORT BRAND
DALMIA CEMENT
ఇప్పుడు
పెర్మిట్లు తదితర అవసరములు లేకుండా
సులభంగా దొరుకుతోంది
A DALMIA ENTERPRISE
దాల్మియా సిమెంట్ (భారత) లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ మరియు పనిస్థలము: దాల్మియాపురము (మద్రాసు రాష్ట్రం)
సేల్స్ సెల్లింగ్ ఏజంట్లు: సిమెంట్ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్,
దాల్మియాపురము (మద్రాసు స్టేట్)

పన్ను ఎగవేసిన సంస్థల పేర్లు చెప్పటానికి మొరార్జీ తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబర్ 26 :

పన్నులు, ఎక్సైజ్ సుంకం ఎగగొట్టినందుకు దర్యాప్తు జరుగుతున్న వాణిజ్య సంస్థల పేర్లను వెల్లడించటానికి రాజ్యసభలో ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు గట్టిగా తిరస్కరించారు.

కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యుల నుండివచ్చిన విమర్శలకు శ్రీ దేశాయ్ సమాధానం చెబుతూ ప్రత్యేకంగా ఎవరి విషయమైనా ప్రస్తావించి వివరాలు కావాలని సభ్యులు కోరితే తాను ఆ వివరాలు చెప్పగలమని తెలియ జేశారు.

ప్రజా భద్రత దృష్ట్యా పన్నులు ఎగవేసిన వారి వివరాలు తెలుపలేమని ప్రభుత్వం చెప్పటం ఎంత మాత్రమూ అర్థవంతంగా లేదని సభ్యులు అన్నారు. ఈ విధంగా సమాచారాన్ని దాచి పెట్టటం వలన పన్ను ఎగవేత దారులకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తున్నదని శ్రీ మోహన్ ధారియా ఆరోపించారు.

ఈ దశలో పన్ను ఎగవేత దారుల గురించి సమాచారం అందజేస్తే పన్ను ఎగవేత దారులు యదార్థాన్ని దాచి పెట్టటానికి సహాయం పడటమే గాగలదని ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. డి. పంత్ అన్నారు.

చర్చలో శ్రీ మొరార్జీ దేశాయ్ జోక్యం కలిగించుకుంటూ పన్నులు ఎగగొట్టేవారిపై మీరు కఠినంగా వ్యవహరిస్తే బలుగుతుందని అన్నారు. మొదటి పద్ధతి సరా అరువటం వర్తకులు స్వాధీనం చేసుకోవటం. రెండవ పద్ధతి పన్నులు ఎగగొట్టే వారిని ప్రశ్నించటం. ఈ మార్గాల దశలో ప్రభుత్వానికి అందిన సమాచారం ఆధారంగా దర్యాప్తు జరుపటం అని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు. దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయా సంస్థలకు తెలియకుండా ప్రభుత్వం వ్యవహరించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

1968 మార్చికి 622 కోట్ల ఆదాయపు పన్ను బకాయిలు

శ్రీ రాజనారాయణ్ అడిగిన ప్రశ్నకు ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. డి. పంత్ సమాధానం చెబుతూ 1968 మార్చి నాటికి 622. 61 కోట్ల రూపాయల వరకు ఆదాయం పన్ను బకాయిలు ఉన్నట్లు తెలిపారు.

శ్రీ కులకర్ణి అడిగిన ప్రశ్నకు సహాయ మంత్రి సమాధానం చెబుతూ ఆదాయపు పన్ను బకాయిలు పెరుగకుండా నిరోధించటానికి తీసుకొంటున్న చర్యల గురించి వివరించారు. పన్నుల విధింపు కార్యక్రమాన్ని సరళం చేయటంపై శ్రీ భూతలింగం సమర్పించిన నివేదికను ప్రభుత్వం అమలు జరుపుతున్నదని తెలియ జేశారు. శ్రీ భూతలింగం నివేదికలోని మిగిలిన భాగాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

ఆదాయపు పన్నును బదులుగా పెట్టుబడి పన్ను విధించాలని శ్రీ భూతలింగం చేసిన సిఫార్సులు అమలు చేయగలరా అని శ్రీ కులకర్ణి ప్రశ్నించగా దీనిని పరిశీలిస్తున్నట్లు శ్రీ పంత్ అన్నారు.

ఆర్థిక ఆదాయం కలవారి విషయంలో పన్ను ఎగవేత మొత్తం పెరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కూడా మంత్రి చెప్పారు.

ప్రభుత్వ సంస్థలకుగూడా ఆదాయం పన్ను

ప్రభుత్వ సంస్థలు కూడా ఆదాయపు పన్ను చెల్లిస్తున్నట్లు శ్రీ ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

సమాజంలోని సమాజ సంక్షేమం కోసం పెట్టుబడిదారులు, మిల్ యజమానులు, పన్ను వ్యవస్థ నాలుగు—పనిగా ఆదాయం పన్ను చెల్లిస్తున్నట్లు లేదో పరిగణనలోనికి ప్రభుత్వం ప్రత్యేక దుంత్రాంగం ఏర్పాటు చేసిందా అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

ఆదాయం పన్ను సమాలలో వివిధ అధికారులను ఏ విధంగా బాధ్యులుగా చేసినదీ కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

గోద్రెజ్
ఇచ్చు కొత్త తాళము
లామినా
లామినా, గోద్రెజ్ తయారించిన క్రొత్త ధర రేటురూపుతో నొప్పు తాళము. దానివెలగల తాళములన్నిటిలో ఎక్కువ భద్రతను చేకూరుస్తుంది. తాళములు చేయుటలో 70 సంవత్సరములకు పైబడి అనుభవమున్న గోద్రెజ్ తయారీ. అది లామినేటెడ్ ఉక్కు, క్రోమ్ ప్లేటెడ్ (పూత) బంధము, అఱు లీవర్లతో నేయబడింది.
గోద్రెజ్
ఎల్లప్పుడు లంగరు మార్కుకోసమే అడగండి

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. మార్గశీర్ష శు. అష్టమి : 1968 సం. నవంబరు 27 బుధవారం
బుధ: అష్టమి : సా. 4.52, శతభిషం: రా. 8.47, వర్జ్యం: రా. 3.26 మొదలు 5.6 వరకు.

1968 సం. నవంబరు 28 గురువారం
గురు: నవమి: సా. 5..8, పూ. భా: రా. 9.45, వర్జ్యం: లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ కీలకనామ సం. మార్గశీర్ష శు. అష్టమి : బుధవారం

తుఫాను చర్చ

—:o:—

ఇటీవల రాష్ట్రంలో కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతాలలోను, శ్రీకాకుళం జిల్లాలోను తుఫాను దెబ్బ తగిలి అపారమైన నష్టం వాటిల్లింది. ముఖ్యంగా ఈ నష్టం శ్రీకాకుళంజిల్లాలో అధికంగా ఉంది. ఆ తుఫాను గురించి, ఆ నష్టాన్ని గురించి బాధితులకు సహాయ వ్యవహారాన్ని గురించి శాసనసభలో కొంత చర్చ జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో తుఫాను వల్ల నష్టం మదింపు సరిగ్గా జరగ లేదని, అధికారుల అంచనాలకు అనధికారుల అంచనాలకు, తేడా కన్పిస్తున్నదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ లచ్చన్న వాదించారు. శ్రీ లచ్చన్న ప్రసంగం ఆవేశపూరితంగా ఉంది. సహజమే. ఆ సంభవించిన విపత్తు అటువంటిది. అయితే ఒక విధమైన నష్టం వాటిల్లినప్పుడు ఆ నష్టం మదింపు విషయంలో తేడాలు ఉండటం సహజం. అయితే శ్రీకాకుళంజిల్లాలో సంభవించిన నష్టం మదింపులో అధికారుల అంచనాలకు అనధికారుల అంచనాలకు ఆట్టే తేడా ఉన్నట్లు కనిపించడం లేదు. అధికారుల అంచనాల ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో తుఫాను వలన వాటిల్లిన నష్టం రు. 23 కోట్లు దాకా ఉన్నట్లు చెప్పబడుతున్నది. రాష్ట్ర రెవిన్యూ మంత్రి చేసిన ప్రకటనలో ఆ విషయం ఉంది. అనధికారుల అంచనాలను బట్టి తేలిన నష్టం మొత్తం రు 21 కోట్లుగా ఉన్నట్లు చెప్పబడుతున్నది. అధికారులు చెబుతున్నది రు. 23 కోట్ల నష్టంను ఒక్క కొబ్బరి తోటలకు వాటిల్లిన నష్టమే గాక తదితరంగా వాటిల్లిన నష్టం కూడా మదింపులో ఉన్నదనుకొన్నా, అధికార అనధికార మదింపులకు ఆట్టే తేడా ఉన్నట్లు చెప్పడానికి ఉపపత్తి కనిపించదు.

శ్రీ లచ్చన్న అన్నట్లు అధికారుల అంచనాలు సరిగ్గా లేవని ఒక పక్షాన అంగీకరిద్దామనుకొన్నా అనధికారుల అంచనాలు మాత్రం సరిగ్గా ఉన్నాయని ఎవ్వరూ అనలేరు. ఇటువంటి అంచనాలను ఎవరుచేసినా ఉజ్జాయింపుగా చేసేవిగాని శాస్త్రీయంగా చేయడం కుదరదు. పైగా ఇది వివాద విషయం కాదు. సహాయం ఎట్లా జరుగుతున్నది, ఏ విధంగా జరగాలి అన్న విషయాలు నిక్షేపంగా ఆలోచించుకోవలసి వుంటుంది. ఇట్లా ఒక క్రమంగా వీలుగా చర్చ జరగాలి. అప్పుడు దర్పనిర్మాణాత్మకంగా ఉంటుంది. శాసన సభలో ఈ చర్చ ఆ విధంగా కూడా జరిగింది. సహాయం చేయడంలో జాప్యం, అధికారుల అలసత్వం మొదలైన విమర్శలు జరిగినా దర్పలో శ్రీయుతులు లచ్చన్న ప్రభృతులు కొన్ని మంచి సూచనలు చేశారు. కాని ఇప్పటి ప్రభుత్వం అలసత్వాన్ని గూర్చి తీవ్ర విమర్శలు అవసరం అనిపిస్తుంది. వచ్చిన తుఫాను ఒరిస్సాకు తగిలిందని ముందు అంతా అనుకొన్నారు. మన రాష్ట్రంలో ఆ దెబ్బ విషయం క్రమక్రమంగా గాని తెలియలేదు. ఆ అనంతరం రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఆ ప్రాంతాలకు వెళ్లి, పరిస్థితులను చూడివచ్చి ముఖ్యమంత్రికి నివేదించారు. ఆ వెంటనే ప్రభుత్వం రు. 50 లక్షల సహాయాన్ని మంజూరు చేసింది. రు. 50 లక్షలైనా తక్షణ సహాయం అవసరమని సూచిస్తున్నారు. ప్రభుత్వం మొదటి రు 50 లక్షల సహాయాన్ని ప్రకటించినప్పుడే నష్టాన్ని గూర్చి సవిస్తర అంచనా తెప్పించి అందించి వుండేదనే అభిప్రాయం కలుగుతుంది. ఇప్పటికీ ఆలస్యం కాలేదు. ఇప్పటికీ ఆలస్యం అయితే అయినదానికి ఎవరు బాధ్యులు? ఎవరు సమాధానం చెప్పవలసి వుంటుంది?

"ప్రభుత్వ చర్య పత్రికా స్వాతంత్ర్యానికి దెబ్బ"

గుజరాత్ పత్రికలకు 'బుణ సహాయాలపై రాజ్యసభలో విమర్శలు

న్యూఢిల్లీ, నవంబర్ 26:

గుజరాత్‌లోని జనసంఘ్, లోక్‌సత్తా పత్రికలకు ప్రభుత్వం 25 లక్షల రూపాయలు అప్పు యివ్వడాన్ని సభ్యులు ఎంత నిశితంగా విమర్శించారో అంత గట్టిగాను రక్షించుకోవడానికి సమాచార శాఖామంత్రి శ్రీ కె. కె షా సమర్థించారు.

శ్రీ కృష్ణకాంత్ మరో ఎదురుగు సభ్యులు కలసి లేవదీసిన అత్యవసర ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ గుజరాత్‌లోని యీ పత్రికలను ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికా సంస్థ హస్తగతం చేసుకోవటం తరుణంలో అక్కడ గుత్తాధిపత్యం పెచ్చుకాకుండా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం యీ పత్రికలకు ధన సహాయం యిచ్చిందని, గుత్తాధిపత్య విస్తరణ నిరోధానికై యిది జరిగింది కనుక సదుద్దేశమని మంత్రి సమర్థించారు.

కాని సభ్యులు యిది ఒకకొత్త విధానంగా భావించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య గుత్తాధిపత్య నిరోధంకన్నా పత్రికాస్వాతంత్ర్యానికి ఎక్కువ నష్టాన్ని కలిగించ గలదని సభ్యులు వాదించారు. ఈ విషయంపై పార్లమెంటులో 'చర్చ' జరగాలని కూడా వారు పట్టుబట్టారు.

ఆర్థికపు టబ్బందులలో పడ్డ యితర పత్రికలకు కూడా ఆర్థికంగా సహాయం చేసే అవకాశాల పరిశీలన కూడా జరుగుతున్నదని మంత్రి సమాధానం యిచ్చారు.

'ప్రెస్‌కౌన్సిల్' కార్యకలాపాల విషయంలో ప్రభుత్వానికి సలహా సూచనలు చేసే పార్లమెంటుసంయుక్త పరిశీలక సంఘాన్ని యీవిషయంలో లాంచనప్రాయంగా సంప్రదించటానికి తమకేమీ అభ్యంతరం లేదని మంత్రి కె. కె షా చెప్పారు.

ప్రభుత్వం యిట్లా డబ్బు యివ్వడం పత్రికల కార్యకలాపాలలో జోక్యం చేసుకోడమేనని సభ్యులు చేసిన వాదనను శ్రీ షా అంగీకరించ లేదు.

ప్రధానమైన ప్రశ్నకు సమాధానమిస్తూ గుజరాత్ పత్రికలకు యిచ్చిన ఋణ సహాయంపై సాలీనా 6 శాతం వడ్డీపై యివ్వబడగలదని దీనిని "పబ్లిక్ ట్రస్టు"గా చేసి తగు రక్షణ ఏర్పరచడం జరుగుతుందని వివరించారు.

పత్రికా రంగంలో గుత్తాధిపత్యాన్ని తొలగించేందుకై యిదివరకే న్యూస్ ప్రింటు కేటాయింపు ప్రకటనలు ముట్టగు అంశాల ద్వారా కొన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని యింకా రీతుకొనదగు చర్యలపై ప్రెస్ కౌన్సిల్‌లో యోచన జరుగుతున్నది అని మంత్రి చెప్పారు.

పత్రికా రంగంలో గుత్తాధిపత్య నిరోధంపై సూచనలు చేయటానికి ఒక పార్లమెంటు కమిటీ వేయవలసిన అవసరంఉందని కాంగ్రెసు సభ్యులు కృష్ణకాంత్, మోహన్ ధారియా గారలు అభిప్రాయపడ్డారు.

పేజీలను బట్టి ధరను ఏర్పాటు చేసే నిబంధన చేసేటందుకు రాజ్యాంగాన్ని సవరించాలని కూడా శ్రీకృష్ణకాంత్ కోరారు.

ఈ విషయాన్ని ప్రెస్ కౌన్సిల్‌పై సంయుక్త పరిశీలక సంఘం నివేదిక పరిశీలిస్తున్నప్పుడు గుర్తుంచుకోడం జరుగుతుందని మంత్రి అన్నారు.

ప్రభుత్వం గుత్తాధిపత్య నిరోధానికి ఒక బిల్లు పెట్టాలి అని శ్రీ బంకా బిహారీదాస్ అన్నారు.

ప్రెస్ కమిషన్ నివేదిక తర్వాత ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని దీని చట్టంలోని 12వ విభాగంలో పత్రికల యాజమాన్యంపై పరిశీలనకు అవసరమైన అంశాలున్నాయి అని మంత్రి శ్రీ షా వివరించారు.

ఇప్పుడు గుజరాత్‌లో పత్రికలకుఇస్తున్న సహాయం అనలే ఆర్థిక చిక్కులోను ఉన్న ఆ పత్రికలకు మరింత భారం కాగలదేమో ఎందుకంటే సాలీనా లక్షన్నర దాకా వడ్డీ 4 లక్షల దాకా అసలు ఆ పత్రికలు జమకట్ట గలవా? ఆడిట్‌కు ఎటువంటి ఏర్పాట్లు చేశారు? అని మంత్రిని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు.

శ్రీ షా "బకాయిల విషయం" ఎలా చేయాలి అన్నది ఆడిట్‌ను ఎలా ఏర్పరచాలి అన్నది పరిశీలిస్తున్నామని జవాబుచెప్పుతూ, యీ పత్రికలకు గల అసలు యిబ్బంది యిప్పుడున్న అప్పులపై పెద్ద ఎత్తున వడ్డీలు కట్టవలసిరావటమే అని అన్నారు. అయితే "ట్రస్టు"గా మార్చి వేసిన వెంటనే ఆడిటింగ్‌కు "ట్రస్టు" చట్టం ప్రకారమే జరుగుతుందని, ప్రభుత్వ జోక్యమే అవసరముండదని అన్నారు.

పోతే ప్రెస్ కౌన్సిలు ద్వారా యీ అప్పులను యివ్వాలి అన్న అంశం విషయంలో రెండు అభిప్రాయాలున్నాయని మంత్రి అన్నారు.

ప్రెస్ కౌన్సిలు లూదుకు అంగీకరిస్తుందా లన్నది ఒకటి అలా చేయడం తెలివైన పనిదేనా? అన్నది మరొకటి? అని శ్రీ షా వివరించారు.

శ్రీ ఏ. జి. కులకర్ణి ప్రభుత్వం చిన్న పత్రికల సహకార సంస్థలను జాగ్రత్తపరిచి సహకార సంస్థలను ప్రోత్సహించాలి అన్నారు. వాటికి సహాయం చేయటం ద్వారా చిక్కులురాకుండా అన్నారు.

జిల్లా పత్రికలు నడిపే సహకార సంస్థలకు చేసే సహాయ పరిమితిని పెంపొందించడం జరిగింది అన్నారు.

శ్రీ అబ్దుల్ జబ్బార్, కేరళం పైకం పంచి పెట్టి గుత్తాధిపత్యాన్ని నిరోధించలేము అని మంత్రిని హెచ్చరించారు.

"ట్రస్టీ" అనగానే ప్రజా ధనానికిభద్రత ఉండదని ఆయన అన్నారు.

ఇది ఒక్క గుజరాత్ లోకసత్తా జనసత్తాకు మాత్రమే ప్రత్యేక సమస్యగా ఉండదు.

మార్క్సిస్టుపార్టీ బహిష్కరణకు కేంద్రం తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబర్ 26: మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలన్న కోర్కెను కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో నిర్మొహమాటంగా తిరస్కరించింది.

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సుశీలా రోహటగీ చేసిన ప్రశ్నకు తేళ్ల వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ శుక్లా సమాధానంచెబుతూ అత్యవసర పరిస్థితి అధికారాలు లేకుండా ప్రభుత్వం రాజకీయ పార్టీలను నిషేధించ జాలదని తెలిపారు.

కలకత్తాలో మెక్‌నమారా వ్యతిరేక ప్రదర్శనల వలన ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనటానికిగాని, కేరళలో పోలీసు స్టేషన్‌లపై జరిగిన దాడుల వలన ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొనటానికిగాని రాజకీయ పార్టీలను నిషేధించాలనే విధానాన్ని ప్రభుత్వం అనుసరించ జాలదని శ్రీ ఎస్.పి. సి. నాయుడు(కాం) అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రిచెప్పారు.

రాజకీయ పార్టీలను బహిష్కరించటానికి రాజ్యాంగం ప్రకారం అవకాశం లేదని కూడా శ్రీ శుక్లా చెప్పారు.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు మెక్‌నమారా గత వారం కలకత్తా సందర్శించినప్పుడు జరిగిన విద్యార్థి ప్రదర్శనలపై శ్రీ శుక్లా సవివరంగా చేసిన ప్రకటన అనంతరం మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీని బహిష్కరించాలని కాంగ్రెసు సభ్యులు గట్టిగా కోరారు.

కలకత్తాలో పోలీసు స్టేషన్‌లపై బాంబులతో దాడి జరిపిన నక్సల్బరీ వాదులైన విద్యార్థులచర్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ అయిదుగురు సభ్యులు ప్రతిపాదించిన తీర్మానంపై శ్రీ శుక్లా ఒక ప్రకటన చేశారు.

భారతదేశంలోకి నిరంతరం రవాణా అవుతున్న మావో ప్రచార పత్రాల వలననే యిటువంటి సంఘటనలు జరుగుతున్నాయని శ్రీమతి రోహతాగి ఆరోపించారు. దేశంలో ఉగ్రవాద కమ్యూనిస్టుల కార్యక్రమాలు, వివిధరకాల సేవల కార్యక్రమాలు అరికట్టటానికి చర్యలకై దేశీయాంగ శాఖ పార్లమెంటులో ఒక తీర్మానం ప్రతిపాదించాలని కూడా ఆమె కోరారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సవరణ బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 26: సుప్రీం కోర్టు న్యాయమూర్తుల (సర్వీసు నిబంధనలు) సవరణ బిల్లును దేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ శుక్లా నేడు లోకసభలో ప్రతిపాదించారు.

ప్రస్తుతం నిబంధనల ప్రకారం సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులైన హైకోర్టు న్యాయమూర్తి తనకు యిదివరకు వున్న సెలవును కొత్త పదవిలో వాడుకొనటానికి వీలు లేదు. ఈ సవరణ బిల్లు ప్రకారం కొన్ని నిబంధనలకు లోబడి న్యాయమూర్తి ఆ సెలవును వాడుకొనటానికి వీలుంటుంది.

గన్నవరంలో కళాశాల

పచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏర్పాటుకు కృషి

గన్నవరం, నవంబర్ 26: గన్నవరం తాలూకాలోని ప్రముఖుల సమావేశం మొన్న ఇక్కడి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. 1969 జూన్ నుంచి గన్నవరంలో ఆర్ట్సు, సైన్సు కళాశాల నెలకొల్పాలని నిర్ణయించారు. నందివాడకు చెందిన శ్రీ మేముల వల్లి కోదండరామయ్య కళాశాల తన పేరుమీద ఏర్పాటు చేసే పద్దతిపై లక్ష రూపాయల విరాళం యిస్తానని చెప్పారు.

ఒక బ్లాకును తమ పేరుమీద నిర్మించే ఏర్పాటుతో వెల్తిపాడుకు చెందిన శ్రీ కాట్రగడ్డ కోటయ్య 29 వేల రూపాయలు విరాళం యిస్తున్నట్టు ప్రకటించారు.

మరి అయిదు లక్షల విరాళం వసూలు చేయడానికి ఒక నిర్వాహక సంఘాన్ని ఏర్పాటు యడానికి సమావేశం వారు నిశ్చయించారు. డిసెంబరు మొదటి తేదీన ఇక్కడి ఉన్నత పాఠశాలలో జరిగే సమావేశంలో సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.

భారతీయ దృక్పథంతో సమస్యల పరిశీలన

జాతీయ సమైక్యతా మహాసభలో దేశీయాంగమంత్రి చవాన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 26

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలను, విధానాలను హిందూ లేదా ముస్లిం, లేదా ప్రాంతీయ దృష్టితో కాక సమష్టి భారతీయ దృక్పథంనుంచి పరిశీలించి, దర్శించే వాతావరణాన్ని సృష్టించే విషయమై కేంద్ర నాయకత్వం ప్రయత్నిస్తున్నదని దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడి చెప్పారు.

ఢిల్లీ కేంద్ర పౌర సంఘం ఏర్పాటు చేసిన రెండవ జాతీయ సమైక్యతా మహాసభకు శ్రీ చవాన్ ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రజలలో భారతీయ భావాన్ని స్థాపింప జేయడం మన మౌలిక లక్ష్యం కావాలని ఉద్ఘాటించారు.

ఈ మార్గం ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా పని చేయ గలదని, భిన్నత్వం గల భారతీయ సమైక్యత పరచడం అప్పుడే సాధ్యపడ గలదని ఆయన చెప్పారు.

మన దేశంలో అల్ప సంఖ్యాక వర్గాల వారు భయాందోళనలతో జీవించేవాతావరణంసృష్టించబడరాదన్నారు.

సమస్యలను బజారు కీడ్చే దోరణి ప్రబలడం పట్ల ఆయన తీవ్రాందోళన వ్యక్తపరుస్తూ, దళుర్జన్య పద్దతులు చేపట్టడం అనుచితమని ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి తగు చర్యలు గైకొనాలని చెప్పారు.

ప్రజల వద్దకు వెళ్లి, వారిని చైతన్యవంతం చేయడానికి కృషి చేయాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో అభిప్రాయ భేదాలను పరస్పరం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, ప్రజలను మనం ఒప్పించాలని చవాన్ పేర్కొన్నారు.

ప్రాంతీయ దురభిమానాలు, సంకుచిత దోరణులు పెరగడం, కుల, మత సామరస్యం లేక పోవడం హానికరమని, సమైక్యతా సాధనకు జాతీయ సమైక్య మండలి ప్రకటించిన లక్ష్యాలు ఆచరణయుక్తమైనవని ఆయన అన్నారు.

అన్ని రకాల వివక్ష దోరణులను రూపుమాపడంలో గత 20 యేళ్లలో మనం పేర్కొన్న దగిన పురోగతి సాధించామని, సాంఘిక పురోగతి విషయంలో చేయవలసిన పని ఇంకా చాలా ఉన్నదని దేశీయాంగమంత్రి పేర్కొన్నారు.

ఈ మహాసభకు కేంద్ర రవాణా, నౌకా వాణిజ్య శాఖమంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు అధ్యక్షత వహించారు.

జాతి విచ్ఛిన్నానికి ప్రయత్నిస్తున్నవిచ్ఛిన్నకర శక్తులు పనిచేస్తున్నప్పటికీ దేశంలో శాంతి, సమైక్యాల రక్షణకు నిరంతర కృషి సాగాలి ఈ మహాసభ తీర్మానించింది.

స్వాతంత్ర్యం లభించి 20 సంవత్సరాలు గడిచినా ఈ మౌలిక లక్ష్యాన్ని విస్మరించడం నివారకరమని పైతీర్మానంలో పేర్కొనబడింది.

భిన్నత్వంలో ఏకత్వం. స్వేచ్ఛాయుత ఆలోచన, లౌకిక విధానం, సాంఘిక, ఆర్థికన్యాయం, మత సామరస్యం నిలువల పట్ల తమకు సంపూర్ణ విశ్వాసంకలదని, ఈ నిలువల అమలుకు తమ మహాసభ పునరంకితం కాగలదని తీర్మానించబడింది.

ఈ మహాసభకు వివిధ మతాల, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సాంఘిక సేవా కార్యకర్తలు హాజరైనారు.

——o:o——

పెదనందిపాడు కళాశాల

సారస్వత నాటక కళాసమితి

పెదనందిపాడు, నవంబరు 26: పెదనందిపాడు కళాశాల 'సారస్వత నాటక కళాసమితి' ప్రారంభోత్సవము చీరాల వి. యస్. ఆర్. అండ్ సన్స్ ఆర్.యస్. కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ జాగర్లమూడి శివరామప్రసాద్ అధ్యక్షతన జరిగింది. చీరాల వి.యస్.ఆర్. అండ్ సన్స్ ఆర్. యస్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. జగదీశ్వరరావు ప్రసంగించారు. సారస్వత ప్రాధాన్యతను గురించి కళాశాల కమిటీ అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ రంగనాయకులు చౌదరి ప్రసంగించారు. విద్యార్థులలో నైతిక ప్రమాణములు, సంపాదించవలసిన ఆవశ్యకతనుగూర్చి కృష్ణా జిల్లా వ్యాయమూర్తి శ్రీ తేళ్ళ కృష్ణయ్య చౌదరి పేర్కొనినారు.

లోయత కళాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ జె. రాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. శివరామకృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

సంఘ సంస్కర్త వి. రామారావు

రాష్ట్ర శాసనసభ జోహార్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 26: రాష్ట్ర శాసనసభ నేడు శాసన సభ్యుడు శ్రీ వి. రామారావు, మాజీ సభ్యుడు శ్రీ సంతప్పగార్ల మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించింది.

హరిజనోద్ధారకులుగా, సంఘ సంస్కర్తలుగా, నిస్వార్థ ప్రజా సేవకులుగా ఈ ఇద్దరూ చేసిన సేవకు సభ్యులు తమ శ్రద్ధాంజలులు సమర్పించారు.

ముఖ్యమంత్రి తరపున సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టిన శ్రీ వి.బి. రాజు మాట్లాడుతూ, శ్రీ వి. రామారావు గొప్ప సంఘ సేవకుడని, హరిజనాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అనన్య సామాన్యమైనదని అన్నారు. శ్రీ రామారావు మృత నగర రాజకీయ, సాంఘిక జీవితంలో తీరని లోటును సృష్టించిందని ఆయన చెప్పారు.

శ్రీ కె. శాంతయ్య(కాం), శ్రీ రామారావు మృత కర్మకారులకు తీరని లోటు అని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) తోళ్ల పరిశ్రమకు సంబంధించిన పాలిటెక్నిక్‌ను ఏర్పాటుచేసి శ్రీ రామారావు పేరు పెట్టాలని కోరారు.

శ్రీయుతులు ఆర్. సత్యనారాయణరాజు (అతివాద కమ్యూ.), బద్రివిశాల్‌పిట్టి (ఎస్. ఎస్.పి.), డాక్టర్ టి.ఎస్. మూర్తి (డి.ఎస్.), అహమ్మద్ హుస్సేన్ (మజ్లిస్), ఎం.బి. రాజారావు(కాం), కె. ముసుస్వామి(డి.ఎస్.), కె. సోమేశ్వరరావు(కాం), టి. నాగేశ్వరరావు(కాం). ఎల్. ఎస్. నారాయణ(కాం), ఎం. వెంకటనారాయణ(కాం)కూడా శ్రీ రామారావు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ప్రసంగించారు.

అధ్యక్ష స్థానంలో ఉన్న ఉపసభాపతి శ్రీ వాసుదేవకృష్ణజీనాయక్ సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, శ్రీ రామారావు ఆత్మకు శాంతి కలగాలని కాంక్షించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడుతూ, వెనుకబడిన జాతుల కోసం శ్రీ రామారావు చేసిన సేవ నిలువ కట్టలేనిదని అన్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (కమ్యూ.), శ్రీ రామారావు సుగుణసంపత్తిని కొనియాడారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిపబ్లికన్) 1952 నుంచి శాసనసభ్యుడుగా, హరిజన నాయకుడుగా శ్రీ రామారావు జరిపిన కృషిని శ్లాఘించారు.

శ్రీ అన్నదాత మాధవరావు (జనసంఘం) 1952 నుంచి నిరాటంకంగా శ్రీ రామారావు శాసనసభ్యుడుగా ఉన్నారంటే ప్రజా సేవకుడుగా ఆయన విశిష్టత విదితమవుతున్నదన్నారు.

న్యాయశాఖామంత్రి శ్రీ టి.వి. రాఘవులు మాట్లాడుతూ, వర్ణాంతర వివాహాలకు శ్రీ రామారావు దోహదం చేశారని, చర్మకారుల అభివృద్ధికి ఆయన చేసిన కృషి శ్లాఘనీయమని అన్నారు.

అనంతరం సభ్యులు రెండు నిముషాలు మౌనంగా నిలబడి, శ్రద్ధాంజలి సమర్పించారు.

అటుపిమ్మట సభ శ్రీ సంతప్ప మృతివల్ల సానుభూతి తెలుపుతూ తీర్మానం చేసింది.

విజయనగరం తాలూకా ఎన్. జి. ఓ. ల సంఘ వార్షికోత్సవం

విజయనగరం, నవంబరు 26: ఎన్. జి. ఓ. లకు, గెజిటెడ్ అధికారులకు మధ్య వ్యత్యాసం ఉండడంలో సబబుగోచరించడం లేదని, అంతా ప్రభుత్వ ఉద్యోగులేనని విజయనగరం తాలూకా ఎన్. జి. ఓ. ల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ సబ్‌కలెక్టర్ శ్రీ కె. స్వామినాథన్ అన్నారు. జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ అర్. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె.వి శ్రీరామ్‌కుమార్ ప్రసంగించారు. పార్లమెంటులో శాసనంచేయ సంకల్పించిన ప్రవర్తన నియమావళి విషయమై శ్రీ ఎ. ప్రకాశరావు ప్రసంగించారు. (స్వ.వి.)

"కేరళలో పోలీస్ స్టేషన్‌లపై దాడులు"

రాష్ట్రప్రభుత్వ నిస్సహాయ స్థితిపై కేంద్ర ప్రభుత్వం ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 26

కేరళలో రెండవ పోలీసుస్టేషన్‌పై సాయుధ గుంపులు జరిపిన దాడిని కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళనతో పరిశీలిస్తున్నది.

పోలీసు స్టేషన్లపై కేరళలో ఒకదాని వెంట ఒకటిగా జరిగిన సాయుధ దాడుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన అధికారులకు తానే రక్షణ యివ్వలేని స్థితిలో వున్నదన్న కొంతమంది మంత్రి వర్గంలోని వారి అంచనాను ధృవపరుచుతున్నదని అని కూడా భావించబడుతున్నది. 'పుల్వల్లి' లోను తెల్లిచెరిలోను పోలీసు స్టేషన్‌పై ముట్టడి జరగటం తీవ్ర ఆందోళన కరమైన సంగతి కేరళనుండి అందుతున్న వర్తమానాన్ని బట్టి యీ దాడులలో కమ్యూనిస్టులలో ఉగ్రవాదులైతమను తాము "నక్సల్‌బరీ వాదులం" అని చెప్పుకుంటున్న కమ్యూనిస్టు వర్గం యొక్క 'ప్రేరణ' వున్నదన్న సంగతి స్పష్టం అయితే ఆందోళన చెందుతున్న దనే గాని కేంద్రప్రభుత్వం యీ 'దాడుల' వెనా ఆట కట్టాలని యోచిస్తున్నదో యెట్టి చర్యలను తలపెట్టిందో మాత్రం తెలియడం లేదు. రోగన యిట్టి పరిస్థితిని పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం వున్నప్పుడు ఏర్పడింది. కేంద్రం లో పదవులలో రాష్ట్ర ముఖ్యమంత్రికి గల బాధ్యతను పదేపదే గుర్తు చేసి తిరుగుబాటు దాడులను అరికట్టజేసింది.

కేరళ ప్రభుత్వం తన బాధ్యతను సరిగ్గా వాలినంతగా నిర్వర్తించలేకపోతున్నది శాంతి భద్రతలను కాపాడలేక పోతున్నది అనుకు వారు కొందరు కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళనతో పరిశీలిస్తున్నది.

ఈ వారంలో పార్లమెంటులో పుల్వల్లి తెల్లిచెరి సంఘటనలు తలఎత్తవచ్చు. కమ్యూనిస్టేతర సభ్యులలో పాటు కాంగ్రెస్‌సభ్యులు కూడా దాని పై ప్రభుత్వాన్ని కదిలించే అవకాశాలు వున్నాయి.

——o——

కోట బొమ్మాళి పరపతి సంఘం

కోటబొమ్మాళి, నవంబర్ 26: కోట బొమ్మాళి విశాల సహకార పరపతి సంఘపు ఎన్నికలను శ్రీ పి. ప్రభాకరరావు కోఆపరేటివ్ పబ్లిసిటీ ఆఫీసరు జరిపించారు.

అధ్యక్షులుగా శ్రీ లాడిసుబ్బారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ సన్నాయికుని చిట్టిబాబు, డైరెక్టర్లుగా శ్రీయుతులు బోయినపరయ్య, కోరాడ సూర్యనారాయణ, కిల్లి అప్పయ్య, పాట్నూరు సోమదేవుడు, కమ్మకట్టు రమణి నాయుడు, బోయిన నారాయణమూర్తి, సకలభక్తుల లీలరాజు, 1968—69 సంవత్సరమునకు ఎన్నికోబడినారని శ్రీ ఎస్. సూర్యనారాయణ (కోటబొమ్మాళి విశాల సహకార పరపతి సంఘము కార్యదర్శి) తెలియజేస్తున్నారు.

ఋణములు పొందండి

రు. 500 నుండి రు. 12000 వరకు సొంత పూచీమీద— వివాహము, వ్యాపారము, గృహము, కారు, స్కూటర్ వగైరాలకు—60 వాయిదాలలో తేలికగా చెల్లించవచ్చు. ఇంగ్లీషు లేక హిందీలో ఒక ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Kuber Finance (P) Ltd
(APM) Seetla, Amritsar.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



"ఎస్ కాస్ట్ 68"
రు. 320 నెం గల సర్వత్ర 3బ్యాండ్, ఆర్ పవర్ ఫుల్, పార్టు బులీ బ్రూవ్‌స్టర్‌ను నెలకు రు. 10 వంతున చెల్లించేపద్దతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపగలము.
Japan Agencies (AP-M-10)
P. B. 1194, Delhi—6.

తాపలెను

దక్షిణభారతములో శ్రేష్టమైన ఉత్పత్తులవిశ్వప్రసిద్ధి చెందిన పూజా మేళాన తయారీలు
"రవి శంకర్"
మరాడ సీకాయిపొడి, రోసవల్లుపొడి, రంగవిలం విక్రయించుటకు టోకు వ్యాపారులు కావలెను.
TRADE MARK
రవి ఇండస్ట్రీస్,
44—కె, సెలయప్పన్ విధి, తండియార్‌పేట, మద్రాసు—21.

అఖిల భారత పశువుల మరియు కోళ్ల ప్రదర్శనము

సుభాష్ గ్రౌండ్, బెంగుళూరు, మైసూరు స్టేట్
1968 డిసెంబరు 29 నుండి 1969 జనవరి 5 వరకు
తప్పక విచ్చేయండి.
ఉచిత ప్రవేశము

ప్రదర్శన వివరములు:

* మంచి జాతి ఆవులు, ఎద్దులు, గేదెలు దున్నపోతులు, గొర్రెలు మేకలు, పందులు కోళ్ళజాతులు,
* ప్రైయిషియన్, జర్సీ, మరియు యితర విదేశీ సంకరజాతి పశుగణములు
* వ్యవసాయమునందు,పశుపోషణ నందు ఆధునికనవీనపద్దతులు
* వ్యవసాయము, మత్స్య సంపద అటవీ సంపద. కుటుంబ నియంత్రణ మొదలైన శాఖల ప్రదర్శనములు.
* సరికొత్త పనిముట్లు, పెస్టిసైడ్సు, ఎరువుల, కోళ్ళ ఆహార ఉత్పత్తులు
* సాంస్కృతిక మరియు చలనచిత్ర ప్రదర్శనములు వుండును.
* ఆబోతులు, ఆవులు, పడ్డలు, ఎడ్లు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్ళు వగైరాలలో యెన్నుకోబడినవానికి బహుమతులు యివ్వబడును

ఈ ప్రదర్శనమునందు నాల్గునగోరు పశుగణము / కోళ్ళకై యెంటీలు అందుకొనబడు ఆఖరు తేదీ 10 డిసెంబరు1968.

వివరములకు:

శ్రీ రాష్ట్ర మంత్రి పశుపోషకశాఖ అధికారులతో సంప్రదింపవలెను.

లేక

ఆర్గనైజర్స్, డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్, (లైవ్‌స్టాక్ బ్రాంచ్ సెక్షన్) మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్, అగ్రికల్చర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్, 3 అన్సారీ రోడ్, దరియాగంజ్ ఢిల్లీ.

davp 537(129)/68

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ (ప్రాజెక్టు డిపార్టుమెంటు

టెండరు నోటీసు నెం. 4/68-69

ఈ దిగువ సదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు రిజిస్టర్ కంట్రాక్టర్ల వద్దనుండి, శ్రీ నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీర్ వారిచే గుంటూరులో వారి ఆఫీసునందు 28—12—68 తేదీన సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

నెం.	పని పేరు	ధరావతు	కంట్రాక్టు కాలపరిమితి	టెండరు షెడ్యూలు ఖరీదు: బిడ్డీలు	సేల్సు టాక్స్	మొత్తం	కంట్రాక్టరు తరగతి
1.	జవహర్ కాలువ (నాగార్జున సాగర్ కుడి కాలువ) పై 100—6—000 నుండి పై 101—3—220 వరకు త్రవ్వుట.	రూ. 13,000	9నెలలు	రూ. 20	రూ. పై 0—60	రూ. పై 20—60	మూడవ తరగతి, ఆ పై తరగతుల కాంట్రాక్టరు
2.	జవహరు కాలువ (నాగార్జునసాగర్‌కుడి కాలువ) పై .105—6—000నుండి పై 106—5—000 వరకు త్రవ్వుట.	14,000	10నెలలు	22	0—66	22—66	డిటో

గమనికి: 1. శ్రీ నాగార్జునసాగర్ కెనాల్స్ చీఫ్‌ఇంజనీర్‌వారి వద్ద రు. 50,000లు బిడ్‌సెక్యూరిటీ డిపాజిట్టు చేసి, నిర్ణీతమైన బాండు వ్రాసిన వారు పై నుదహరించిన ధరావతులో 2/5 వంతు మాత్రమే నెల్లించవచ్చును.

2. టెండరు ఫారములు ఒక్కొక్క పనికి ఒక్కొక్క సెట్టుకు సెల్సుటాక్స్‌తోసహా పై నుదహరించిన రేట్ల ప్రకారము సొమ్ము చెల్లించి సూపరింటెండింగ్ ఇంజనీరు వారి ఆఫీసునుండి 23—12—68 తేదీ తరువాత ఆఫీసు పని చేయు సమయములో ఆఫీసు పనిచేయు దినములలో పొందవచ్చును ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలో తిరిగి వాపస చేయబడదు. టెండరు తీసుకొను రోజున టెండరు ఫారములు పై చెప్పబడవు.

టెండరు ఫారములకు సరఖాస్తులు తేదీ 18—12—68 లోగా ఆఫీసుకు చేరవలెను.

4. కంట్రాక్టు పరమ్ : బమ్మీ.

5. టెండరు ఫారము ఖరీదు పే అండు ఎకౌంట్సు ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, గుంటూరువారి పేర స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోగాని చెల్లించి సదరు డిమాండ్ డ్రాఫ్టును టెండరు ఫారముల కొరకు సరఖాస్తులతో సంపవలెను.

గుంటూరు—4
18—11—68

(సం.) పి వి. రావు.
సూపరింటెండింగ్ ఇంజనీర్,
నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిలు, గుంటూరు.

తెలంగాణ అభివృద్ధికి 30 కోట్లు వ్యయం

మంత్రి శ్రీ సిద్ధారెడ్డి వివరణ: హుస్సేన్ మియావాగు ఆనకట్టకు శంకుస్థాపన

కరీంనగర్, నవంబరు 26: 1970 నాటికి పోచంపాడు ప్రాజెక్టు జలాలు 40 వేల ఎకరాలకు లభ్యం కాగలదని నీటిపారుదలశాఖా మంత్రి శ్రీ కీలం సిద్ధారెడ్డి పేర్కొన్నారు. చతుర్థప్రణాళికాంతానికి పోచంపాడు నిర్మాణం పూర్తి కావించాలని 5.70 లక్షల ఎకరాలకు నీటిని అందచేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు.

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకా గంగారం గ్రామ సమీపంలో హుస్సేన్‌మియావాగు ఆనకట్టకు మంత్రి శ్రీ సిద్ధారెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లా క

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషన్‌ను సంపాదించ సంసిద్ధులగుటకు యిది మిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొఱకు శుభ్రపరిచిన యక్షరముకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
6, స్ప్రింగర్స్‌వీధి, మద్రాసు-1.

ఆంధ్రా యూనివర్శిటీ,
వాల్తేరు

No.A-IV-1/32383/68 dt. 18-11-68

మధురవాడ సమీపమున నగరం పాలెం గ్రామంవద్ద 'సీస్ రీసర్చిలేబొరేటరీ' నిర్మించు పనికి సీలు వేసిన టెండర్లు ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ వారిచే 19-12-68 తేదీ సా. 4 గంటలవరకు స్వీకరించబడును. షెడ్యూల్సు స్పెసిఫికేషన్లు రు. 4 లు చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రార్‌వారినుంచి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. "Palitari" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవానిని నల్లనిగా మార్చి, ఆటుపైనవన్నీ నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి సరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం కలుగుచున్న డబ్బు వాపసు. ధర రు. 10/—.

Sri Krishna Chandra Vaidya
(APH/D) P. O Katrisarai (Gaya)

చేతి గడియారం
రు 6/—లకు మాత్రమే

5 జ్యూయల్స్‌గల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతోటు 6/- లకే మా చెయిన్ పద్ధతి ప్రకారం పొందండి. పోస్టేజి రు 1.15 అదనం.

షరతు : మా హనీమూన్ సెంటు వ్యాపారాభివృద్ధికై లూకీముల్ వాసనతో పెట్టబడింది. ఇష్టంలేనివారికి డబ్బు వాపసు చేయబడును.

SWISS WATCH TRADING Co.
P.B. 87 (APT) Jullundur City

చక్కని కుట్టు
ప్రారంభమయ్యేది

Newfields

మోడి దారాలతోనే

మోడి దారాలు మృదువుగాను, అతి గట్టిగాను వుండగలవు కనుక ఇంట్లో కుట్టడానికు ఎంబ్రాయిడరీ పనులకు సాటిలేనివి.



మోడి థ్రెడ్స్ మిల్స్
నాణ్యమైన దారాలను తయారుచేయువారు
ప్రొప్రయిటర్లు:
మోడి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ కం., లి.,
మోడినగర్ (యు.పి.)

హైదరాబాద్ టెలిఫోన్స్

36, 37, 38, 43, 44, 45, 49, 57 58 59, 70, 71 మరియు 72 నెంబర్లతో ప్రారంభమగు టెలిఫోను బిల్లులు, ఆయాకు సంబంధించిన వారి కందరకు పంపబడినవి. ఈ బిల్లుల అందకున్న యెడల 45678 టెలిఫోన్ నెంబరును పిలిచి, పై బిల్లులకు యూనిట్ రేటు కాపీలు పొంద గోరదమైనది. ఈ బిల్లుల తాలూకు మొత్తములు 5-12-968 తేదీలోగా చెల్లించుటకు యున్నది. కాబట్టి [illegible] అందరి కోసుగుకుండా యీ డబ్బును వెంటనే చెల్లించ కోరడమైనది. మేము మీరు సక్రమంగా సేవలేయుటకు దయచేసి సహకరించండి.

డిస్ట్రిక్టు మేనేజరు,
టెలిఫోన్స్, హైదరాబాద్-33.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Badhakrishna at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3. Editor: N. Sambhu Prasad. Phone: Vijayawada 5667, 5226.

యూరోపా ద్రవ్య విపణిలో సంక్షోభం నివారణ

ఫ్రాంక్ పౌను విలువలు బలపడిన ఫలితం

బంగారం ధరలో ఇంకా అస్థిర స్థితి

పారిస్, నవంబరు 26:

యూరోపా మార్కెట్లలో గతవారం ఏర్పడిన సంక్షోభం సమసిపోయింది. నిన్న మార్కెట్లు తెరచిన తర్వాత ఫ్రాంక్, డాలర్, స్టెర్లింగ్‌లు కోల్పోయిన బలాన్ని తిరిగి పుంజుకున్నట్లు వెల్లడైంది.

బాన్‌లో పాశ్చాత్య దేశాల సమావేశం చేసిన నిర్ణయాలకు అనుగుణంగా యూరోపా మార్కెట్లు చర్యలు తీసుకున్నాయి. ఫ్రాంకు విలువ తగ్గించేది లేదని ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ ప్రకటించి, విదేశీద్రవ్యంపై కంట్రోలు కట్టుదిట్టం చేశారు.

నిన్న మార్కెట్లు తెరువబడినా విదేశ ద్రవ్య వర్తకులలో ఇంకా ఆందోళన తొలగలేదు. ఈ పరిస్థితి ముఖ్యంగా బంగారం మార్కెట్లలో కనిపించింది.

లండన్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర నిన్న అవున్సు 40—30 డాలర్లకు పెరిగింది. గత శుక్రవారం నాడు 40 డాలర్లు వున్నది. లండన్ ధర పెరగడంతో దీని ప్రభావం జ్యూరిచ్ మార్కెట్ పై పడి అక్కడ నిన్న మధ్యాహ్నానికల్లా బంగారం ధర 40.20 డాలర్లకు పెరిగింది.

కాని లండన్ ధర నిన్న సాయంత్రానికి 40—10 డాలర్లకు మళ్ళీ తగ్గింది.

పారిస్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర నిన్న క్రమంగా పెరగడంతో వ్యాపారం పడి పోయింది. గత వారంలో అవున్సు 40.26 డాలర్లు వుండగా, నిన్న 42.26 డాలర్లు వుంది. మిలన్, బ్రసెల్స్ మార్కెట్లలో బంగారం ధర తగ్గు ముఖం పట్టింది.

ముఖ్యంగా పారిస్ విదేశీ ద్రవ్యమార్కెట్‌లో ఫ్రాంకు బలం నిలదొక్కుకున్న ఫలితంగా గత వారం సంక్షోభం సమయంలో పెరిగిన డాలర్ విలువ మార్క్ (జర్మనీ) విలువ నిన్న మళ్ళీ తగ్గడం జరిగింది.

న్యూయార్క్‌లో పరిస్థితి

న్యూయార్క్ మార్కెట్‌లో మార్క్ (జర్మనీ) విలువ ఇటీవలి సంక్షోభకాలం నాటి విలువకు దిగ జారిపోగా ఫ్రాంక్ విలువ తిరిగి బలపడింది. బ్రిటిష్ పౌను కూడా క్రమంగా బలపడుతోంది.

'వాల్ స్ట్రీట్' మార్కెట్‌లో నిన్న ముమ్మరంగా మారకం జరిగింది. మొత్తం మీద సంక్షోభస్థితి తొలగి పోయినట్లేనని పరిశీలకులు పేర్కొన్నారు.

ఇక లండన్ మార్కెట్‌లో డాలర్, పౌను స్థిరంగానే వున్నాయి. అయినా కరెన్సీకంటే ముడి సరకు, వెండి, బంగారాలకు గిరాకీ పెరిగింది. బంగారు గనులు, పెట్రోల్ కంపెనీ షేర్ల రేట్లు కూడా పెరిగాయి.

ప్రపంచ ద్రవ్య విపణిలో భవిష్యత్తు పట్ల ఆందోళన చెందడమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు.

లండన్ మార్కెట్‌లో చట్టా వ్యాపారం దాదాపు స్తంభించిపోయింది. త్వరలోనే ఈ పరిస్థితి తొలగిపోగలదని ఆర్థిక నిపుణులు ఆశిస్తున్నారు.

జాన్సన్ హోదాలతో చేసిన ప్రకటన ప్రభావం లండన్‌మార్కెట్‌పై పడలేదు.

ఫ్రాంక్‌ఫర్ట్‌లో పెట్టుబడుల ఎగుమతిని ప్రోత్సహించేందుకు పశ్చిమ జర్మనీ ఫెడరల్ బ్యాంకు కొన్ని చర్యలు తీసుకున్నది. ఎగుమతి పెట్టుబడుల గ్యారంటీ రేటు తగ్గించింది.

డిగాల్ నిర్ణయాలు యూరోపా మార్కెట్‌లో తిరిగి సంక్షోభం తలయెత్తడానికి దారి తీయగలవని తమ ప్రభుత్వం భావించడం లేదని బాన్‌లో అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

డిగాల్ పథకం జయప్రదం కావాలనే తాము కోరుతున్నామన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం తన ఆర్థిక వ్యవస్థ పటిష్టం చేసుకొనడానికి తీసుకున్న చర్యలను కూడా పశ్చిమ జర్మనీ బలపరచింది.

డాలర్, ఫ్రాంకు, స్టెర్లింగ్‌లు బలపడినందున, పశ్చిమ జర్మనీ ఫెడరల్ బ్యాంకు 40 కోట్ల డాలర్లను మార్కెట్‌లోకివిడుదల చేయవలసి వున్నది.

పశ్చిమ దేశాల మార్కెట్లలో తాజా పరిణామాలు ప్రోత్సాహకరంగా వున్నవని అమెరికా ఆర్థిక మంత్రి హెన్రీఫౌలర్ నిన్న వాషింగ్టన్‌లో పత్రికా గోష్ఠిలో అన్నారు.

ఫ్రాంకు విలువ ఇంకా బలపడగలదని ఫ్రాంక్ విలువ తగ్గించడం జరిగితే ఆర్థిక రంగంలో దుస్థితికు దారి తీయగలదని అమెరికా భావించినట్లు చెప్పారు.

ఫ్రాంకు విలువ తగ్గిపోగలదన్న భయంతోనే చట్టా వ్యాపారులు పెద్ద మొత్తాలను ఫ్రాన్సు నుంచి విదేశీ బ్యాంకులకు తరలించారని, కాని

రైతులకు ట్రాక్టరు పైర్ సప్లయి

వ్యవసాయ-పారిశ్రామిక సంస్థ పథకం : శాసనసభలో మంత్రి తిమ్మారెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 26 : ట్రాక్టర్లపై సన్నుల రేట్లు సవరించాలని, పేద రైతులకు సహాయంగా వ్యవసాయ—పరిశ్రమల సంస్థ ద్వారా ట్రాక్టరు పైర్లు, విడిభాగాలు సప్లయి చేయాలన్న విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలియ జేశారు.

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ప్రారంభంలో 2500 జతల ట్రాక్టరు పైర్లు సేకరించి ట్రాక్టర్లు గల రైతులకు సక్రమమైన ధరకు సప్లయి చేయడానికి వ్యవసాయ—పరిశ్రమల సంస్థ అంగీకరించిందని మంత్రి తెలియజేశారు. ట్రాక్టరు పైర్ల జత మార్కెట్ ధర రు800—1200రూపాయల మధ్యకలదు. రెండురకాల ట్రాక్టర్లను కూడా ఈ సంస్థ ప్రారంభంలో సేకరిస్తున్నదని ఇవి రైతులకు సప్లయి చేయడం జరుగుతుందని శ్రీ తిమ్మారెడ్డి తెలిపారు.

ట్రాక్టర్ల ఉత్పత్తికి ఇక్కడ ఒక కేంద్రం ఏర్పాటు అవసరతను గురించి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నచ్చచెప్పాలన్న ఒక సభ్యునిసూచనకు శ్రీ తిమ్మారెడ్డి అంగీకరిస్తూ ఈ విషయంపై ఈ వరకే కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

శ్రీమతి ఇందిర (కాం) మాట్లాడుతూ కొందరు రైతులకుకేటాయించిన ట్రాక్టర్లు అధిక ధరపలుకుతున్న ఇతర రాష్ట్రాలకు పోతున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా? అని ప్రశ్నించారు.

మంత్రి సమాధానమిస్తూ, స్థానికంగా ట్రాక్టర్లు దొరకక, ఇతర రాష్ట్రాలనుంచే ఆంధ్రరైతులు అధిక ధరకు ట్రాక్టర్లు తెచ్చుకుంటున్నారన్నారు.

వాణిజ్య బ్యాంకులు రైతులకు ఋణాలు లభింపచేసే సమస్యను కూడా నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావనకు వచ్చింది.

శ్రీ ఎం. ఎస్. వేమయ్య ప్రశ్నకు శ్రీ తిమ్మారెడ్డి బదులు చెబుతూ, రైతులకు స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక పరపతి సౌకర్యాలు కల్పించే ఒక పథకాన్ని హైదరాబాద్ స్టేట్‌బ్యాంకి రూపొందించిందన్నారు.

ఈ పథకం కింద ఎక్కువ దిగుబడినిచ్చేవి, మేలిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలవంటివి కొనుగోలుకు, జీతాల చెల్లింపునకు గాను పంటకు 50 వేలరూపాయలదాకా ఋణాలు ఇస్తారని, ఆ పంట భీమాకు ఒత్తిడి జరగదని చెప్పారు.

ట్రాక్టర్లు, ట్రయిలర్లు, మరనాగళ్లు, పంపు సెట్లవంటి వాటి కొనుగోలుకు కూడా ఋణాలు ఇస్తారని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు. అయితే అలాంటి ఋణం కోసం దరఖాస్తు చేసే రైతుకు కనీసం 25 ఎకరాల భూమి వుండాలన్నారు. పరికరాలు ఖరీదులో 75 శాతం దాకా ఋణాలు ఇస్తారని, దీనికి భీమా వర్తింపజేస్తారని తెలిపారు.

పది ఎకరాలు అంతకంటే ఎక్కువ గల రైతులకు గొట్టపు బావుల త్రవ్వకంవంటి వాటి కోసం ఋణాలు చెల్లింపు మూడవ పథకం, భూసార పరిరక్షణ, అభివృద్ధికి ఉద్దేశించిన నాల్గవ పథకం ప్రస్తుతం మైసూరు రాష్ట్రంలోని రాయ్‌చూర్ జిల్లాకు మాత్రమే పరిమితం చేయబడింది.

పరపతి కార్యక్రమం పేద రైతుకు సహాయపడేదిగా మాత్రమే వుండాలని కనుక, యంత్రాలు, పరికరాలకై ఋణాల మంజూరుకు కనీసం 20 ఎకరాలు రైతు కలిగివుండాలన్న షరతును తొలగించాలని పెక్కుమంది సభ్యులు కోరారు.

శ్రీ తిమ్మారెడ్డి బదులు చెబుతూవ్యవసాయ రంగానికి వాణిజ్య బ్యాంకులు సహాయపడే కార్యక్రమం ఇప్పుడే ప్రారంభమైనదని, ఇది ప్రథమ చర్య అని, తర్వాత చిన్న కమతాలకు కూడా ఈ పథకం విస్తరించవచ్చునని అన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య (కాం) మాట్లాడుతూ సహకార రంగం 40 కోట్ల రూపాయలకు మాత్రమే ఋణం ఇచ్చే కార్యక్రమం రూపొందించిందని, ప్రయివేటు వడ్డీ వ్యాపారం నిషేధించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెబుతోందని, ఇదే జరిగినప్పుడు చిన్న రైతులకు ఏమి జరుగుతుందని ప్రశ్నించారు.

శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రిహైనాన్స్ కార్పొరేషన్‌తో సహా పెక్కు సంస్థలు ఇపుడు వ్యవసాయ పథకాలకు ఆర్థిక సహాయంచేయడానికి ముందుకు వస్తున్నవన్నారు.

మద్రాసులో చెరుకు ధర

టన్నుకు 80 రూ. చొప్పున ఒప్పందంమీద సంతకాలు

మద్రాసు,నవంబరు 26: మద్రాసుచక్కెర ఫ్యాక్టరీల యజమానులకు—చెరుకు ఉత్పత్తిదారులకు మధ్య చెరుకునకు చెల్లించ వలసిన కనీస ధరకు సంబంధించిన ఒప్పందం కుదిరింది.

ఇందుకు సంబంధించిన, నిన్న జరిగిన సమావేశానికి వ్యవసాయమంత్రి శ్రీ ఎ. గోవింద స్వామి అధ్యక్షత వహించారు.

ఈ ఒప్పందం ప్రకారం, చెరుకునకు ప్రతి మెట్రిక్ టన్నుకు 80 రూ.ల కనీస ధరను ఈ ఏడాదికి ముందుగా చెల్లిస్తారు. స్వేచ్ఛా మార్కెట్‌లో అమ్మకంవల్ల ఈ కనీసపు చక్కెరకు స్వింటాల్‌కు సగటున 200 రూ. మించిన ధర లభించినప్పుడు, ప్రతి స్వింటాల్ చక్కెరకు అదనంగా లభించే 10 రూ.ల ధర మీద ప్రతి మెట్రిక్ టన్నుకు 1—50రూ. చొప్పున అదనంగా చెల్లిస్తారు. (పి. టి. ఐ)

రైళ్లకు ఆటంకం కలిగిస్తే శిక్ష విధించేందుకు బిల్లు

ఆర్డినెన్స్ స్థానే ప్రతిపాదన : ఫాసిస్ చర్య అని లోక్‌సభలో ప్రతిపక్షం విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 26: రైలు మార్గాలపై తిష్ట వేసి, పికెటింగ్ జరిపి రైళ్ల రాకపోకలకు ఆటంకం కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తూ జైళ్ళలో బంధించడం జరిగే నేరాలు విచారణ ఫాస్టు ట్రాక్ కోర్టులకు అప్పగించి నిన్న లోక్‌సభలో ప్రతిపక్షాల వారు నిశితంగా విమర్శించారు.

సెప్టెంబరు 19న కేంద్ర సిబ్బందినమెమ్మె సందర్భంలో జారీ చేసిన ఆర్డినెన్సు స్థానే రైల్వే మంత్రి శ్రీపూనాచా ప్రతిపాదించిన బిల్లుపై చర్చలో పాల్గొంటూ ప్రతిపక్ష సభ్యులుఈ విమర్శచేశారు. రైలు మార్గాలపై తిష్ట వేసిలేదా పికెటింగ్‌జరిపి రైళ్ల రాకపోకలకు అవరోధం కల్పించే వారికి రెండు సంవత్సరాలు జైలు 500 —రూ జరిమానా విధించడానికి బిల్లులో అవకాశం కల్పించబడింది. రైళ్లను, లేదా వాగన్లను, అనుమతి లేనిచోట నిలిపివేసి, బాధ్యత నిర్వర్తించకుండా వెళ్లిపోయే రైల్వే పనివారలకు కూడా ఇదేరకంగా శిక్ష విధించబడుతుంది.

ఇటువంటి చర్యను ప్రభుత్వం తీసుకోకపోతే రైల్వేలు సక్రమంగా పని చేయుటుసాధ్యం కాదని శ్రీమతి సుచేతా కృపలానీ చేసినవాదాన్ని కాంగ్రెస్ సభ్యులుఆక్షేపించి బిల్లునుసమర్థించారు.

రైళ్లు నడిపేవి వెళ్లిపోయే రైల్వే పనివారిని శిక్షించడంలో ఫాసిజం ఏమిటి? అలాగే రైళ్ల రాకపోకలకు ఆటంకం కల్పించే వారినిశిక్షించడం ఫాసిజం ఏమిటి అని కాంగ్రెస్ సభ్యుడు ఆల్. డి. భండారే ప్రశ్నించారు.

బిల్లు ప్రతిపాదన సందర్భంగా సభాకార్యక్రమాన్ని వాయిదా వేయాలన్న తీర్మానాలు ప్రతిపాదించడం,ఇదిచట్టవిరోధమైనదిరద్దుచేయాలని డిమాండ్ చేయడం—ఇవన్నీ వృథా అయిన తరువాత బిల్లుపై చర్చ ప్రారంభం అయింది.

ఆర్డినెన్సును సభ తిరస్కరించాలనికోరుతూ ఫెర్నాండేజ ఒక తీర్మానం ప్రతిపాదించారు. బిల్లుకన్నా ముందుగా ఈ తీర్మానాన్ని చర్చించాలన్న వాదాన్ని ఉపసభాపతి శ్రీ ఖాడిల్కర్ త్రోసిపుచ్చారు. బిల్లును, ఫెర్నాండేజ తీర్మానాన్ని ఒకే సమయం సభలో చర్చకు తీసుకున్నారు. తరువాత చర్చను వాయిదావేయాలని కోరుతూ ఫెర్నాండేజ మరో తీర్మానం ప్రతిపాదించగా 77—16 వోట్ల తేడాతో సభవారు ఆ తీర్మానాన్ని త్రోసిపుచ్చారు.

ఈ ఆర్డినెన్సు "ఫాసిస్ట్ చర్య" అని భారత రైల్వేలలో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని అణచి వేయడానికి తలపెట్టినదని ఫెర్నాండజు విమర్శించారు. అనేక ప్రజాస్వామ్య దేశాలలో రైల్వే పనివారలు సమ్మె చేయాల్సి వచ్చిన సందర్భాలున్నవి. కాని ఎక్కడ ఇలాంటి 'ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు' వారు అవలంబించలేదని అన్నారు.

రైల్వే పనివారలలో ఆనైక్యత వల్లనే ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పూనుకుంటగలిగిందని, రైల్వే పనివారలలో సమగ్రతమే ఉంటే ప్రభుత్వం ఈ ఫాసిస్ట్ చర్యలు తీసుకుని ఉండేది కాదని ఆయన అన్నారు.

రైల్వే మంత్రి బిల్లును ప్రతిపాదిస్తూ ఈ బిల్లును సంబంధించి రాజ్యాంగ విషయక పైనలభ్యంతరాలన్నింటినిసభాపతితిరస్కరించారని చెబుతూ, సభవారు బిల్లుపై చర్చ సాగించవచ్చునని అన్నారు.

బిల్లుపై చర్చ ప్రారంభిస్తూ స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పీలూమోడీ సమ్మెల వల్ల బాధపడేది లక్షలాది ప్రజలేనని కార్మికసంఘాలను రాజకీయవాదులు స్వార్థ ప్రయోజనానికి వినియోగించుకుంటున్నారని, కార్మికశ్రేయస్సు వారు కోరడం లేదని అన్నారు. కొన్ని ప్రధాన రంగాలలో సమ్మెలను అనుమతించబూడదని, శ్రీ మోడీ హెచ్చరించారు. సమ్మెలను నిషేధించినప్పుడుకార్మికుల సాధక బాధకాలు తీర్చేందుకు ప్రభుత్వం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయటం మంచిదని ఆయన అన్నారు.

కంభంపాడు పంచాయతీ విద్యుదీకరణ

విజయవాడ, నవంబరు 26: నందిగామ నమీపంలోని కంభంపాడు పంచాయతీవిద్యుత్ సరఫరా విస్తరణకు ఈ నెల 22 వ తేదీన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రేపాల బుచ్చి రామప్పశెట్టి ప్రారంభోత్సవం చేశారు. వీధి దీపాలకు ప్రారంభోత్సవం చేసిన డివిజనల్ ఇంజనీరు బసవరాజారావు గ్రామీణ శ్రమదాన విద్యుత్ పథకం క్రింద 15 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించబడిందని 97 సంపు సెట్లకు 213 బల్బులు, 247 వీధి దీపాలకు కనెక్షన్లు యివ్వబడ్డాయని తెలియజేశారు.

గ్రామ సర్పంచి శ్రీ భండారు సత్యమూర్తి స్వాగతం చెప్పారు.

సభకు సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఉండి మొదలు నాగభూషణం అధ్యక్షత వహించారు.

శ్రీ కస్తూరి ఉమా మహేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

శ్రీ చామర్తి వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.

ఇది

బాధ నివారణకు చేసిన క్రొత్త రూపం



పవరిన్ అదనపు శక్తిగల బాధానాశక టాబ్లెట్స్
బాధను లొంగదీస్తుంది... త్వరగా, సురక్షితంగా

ఇదిగో బాధానాశనానికి క్రొత్త రూపం—దానికి పెట్టిన పేరే పవరిన్—బాధను లొంగదీయటానికి సురక్షితమైన పద్ధతి

పవరిన్ పాజబల్డ్ టాబ్లెట్—బాధను నివారించు వేగంలోను, దారలో పోరాడు శక్తిలోను, ఎక్కువ కాలం నివారణ గుణంలోను సరిక్రొత్త కల్పన. పవరిన్ బాధతో కూడిన ఉద్వేగాన్ని తగ్గించి ఉపశమనం కల్గిస్తుంది.
ఈ సరిక్రొత్త నివారణ ప్రత్యేక సూత్రానుసారం రూపొందినదిది.

అందుచేత, పవరిన్ శక్తిగలది, గాని, హానిలేనిది.
ఈసారి మీకుగాని, మీకు ప్రియమైన మరెవ్వరికైనా బాధ అనుభవిస్తుంటే, తటపటాయించక పవరిన్ అందుకోండి—శక్తిగల బాధానివారిణి. గాని, హానిలేనిది.

తలనొప్పికి, స్నాయువునొప్పులకు, పంటినొప్పికి, జలుబు, ఫ్లూలవల్ల కలుగు అసౌఖ్యతకు శ్రేష్ఠమైనది

* ఒక రోజుకు మూడు మాత్రల మంతటగా క్రమంగావుపయోగించండి

EXTRA STRENGTH POWERIN ANALGESIC Tablets

పవరిన్
బాధను లొంగదీస్తుంది

10% నూనె పెట్రోలు ఖర్చు తగ్గుతుంది...
15% టైరులమీద ఖర్చు తగ్గుతుంది...
10% నిర్వహణమీద విడిభాగాలమీద ఖర్చు తగ్గుతుంది...
విపత్తులు నివారింపబడును...



ఇవన్నీ కూడా
Yenkay LICENCE VDO టాకోగ్రాఫ్
పల్లె సాధ్యమని బస్సు, లారీ వ్యాపారస్థుడు చెప్పిన వివరము.

యన్‌కె/విడివొ టాకోగ్రాఫ్ అంటే ఏమిటి? ఇది అతి మన్నికమైన 'రికార్డింగ్ స్పీడామీటరు'. 24 గంటల బండి ప్రయాణ కాలంలో వివరాలన్నీ రికార్డు చేయబడును. ఏ క్షణంలో అయినా అప్పటి వేగాన్ని, పోయిన దూరము, ఇంజను పనిచేస్తూ బండి తిరగకుండా ఐడ్లింగ్ సమయంలో స్టాపేజీలను, ఇంజన్ పూర్తిగా ఆగిపోయినప్పుడు స్టాపేజీలను రికార్డు చేస్తుంది.

నాలు విధాలుగా లాభాలను పొందుతారు!
● ముందుగా నిర్ణయింపబడిన మైలు షెడ్యూలు తప్పకుండా మీ బండ్లు నుండి మీ బిల్లుండి నుండి ఆర్థిక పలాన్ని పొందుతారు.
● నిర్వహణ ఖర్చులు జాగా తగ్గించుకో గలుగుతారు. సక్రమమైన వేగంతో బండిని నడపబడడం వల్ల నిర్వహణకు కావలసిన పైడలు, స్ప్రింగులు విడిభాగాలమీద ఖర్చు జాగా తగ్గుతుంది.
● భద్రత విస్తుంది — భద్రంగా బండిని నడపడంవల్ల విపత్తులు అవడం నివారింపబడి సర్వీసును అంతరాయం కలుగదు.
● విపత్తు సంభవించినప్పుడు ప్రత్యక్షమైన నిదర్శనాలు సూచింపబడతాయి.

ఏర్పాటు చేయండి
టాకోగ్రాఫ్
భద్రతకు లాభాలకు

డిస్ట్రిబ్యూటర్లు : నదరన్ మెర్కన్‌టైల్ కార్పొరేషన్, 7/3, పటుల్లాస్ రోడ్, మద్రాస్—2.
అతుల్యదుబ్బురావు, ఇంటర్ నేషనల్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, 140, హోసూర్ రోడ్డు, బెంగుళూరు—30.
అమ్మకపు ఏజెంట్లు : ఎసోసియేటెడ్ ట్రేడ్స్, 1, హేస్ రోడ్, బెంగుళూరు—25.